Vasavya Mahila Mandali

# హెచ్.ఐ.వి / ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు

మానసిక - సామాజిక సహకారం అందిస్తూ
సమావేశాలూ, శిక్షణా తరగతులూ నిర్వహించేందుకు

# కార్యకర్తలకు సలహాలు - సూచనలు



A Training Manual on Psycho - Social Support to
Children affected by AIDS

*Content Developed by :*

Dr. Shashi Kiran MG
Assistant Professor of Psychiatry NIMHANS, Bangalore, India

*Translation :*
**Devaraju Ravi**, Hyderabad

*Co-ordination Team :*
**G. Rashmi**
**B. Keerthi**
**A. Vijaya Kumari**
**A. Srinivas Reddy**
**S. Siluvadas**

*Illustrations*
**"Memo" Menda Mohan Rao**

*This Publication is funded by :*
**Step Forward Programme of**
**Abbott Laboratories, USA**

*Acknowledgements :*
**International HIV / AIDS Alliance in India**
**Dr. Sekhar Seshadri, Director, NIMHANS**
**Dr. P. Deeksha**
**Community and Children**
**Implementing NGOs in A.P.**

**June - 2005**

*Copy rights*
**Vasavya Mahila Mandali**
**Benz Circle, Vijayawada-520 010,**
**Andhra Pradesh, India**

A B O U T U S

## Home and Community Based Care and Support programme in Coastal Andhra Pradesh

Since December 2000, International HIV/AIDS Alliance in India has been partnering with the Vasavya Mahila Mandali (VMM), as lead partner for initiating a comprehensive home and community based care and support programme for people living with HIV /AIDS (PLHA), children affected by AIDS (CAA) and affected family members in Coastal Andhra Pradesh. The programme focuses on psycho-social support, medical support, support to nutrition education, livelihood support, and specific support to CAA and till now has reached over 6227 PLHA, 7380 CAA and 10372 affected family members in coastal Andhra Pradesh.

Alliance India's work is made possible through the generous support of Abbott Laboratories Fund's Step Forward Program USA.

***About Alliance........***

The International HIV/AIDS Alliance in India was estalished in India in 1999.

Vision of Alliance India is : A World where people do not die of AIDS

**Objectives**

The strategic goal of Alliance India is to reduce the spread of HIV and to mitigate the impact of AIDS. We achieve this through strong internationally linked, national organisations working effectively together to :

* Improve coverage of effective community focused AIDS action;

* Strengthen the leadership and capacity of civil society to respond to AIDS

* Improve institutional, organisational and policy environments for community HIV/AIDS responses.

**Programmes**

Alliance India, which officers in New Delhi and Hyderabad, provides technical, programmatic and financial support to four Lead Partner organisations and 64 implementing NGOs in the states of Delhi, Andhra Pradesh and Tamil Nadu.

For more information please visit the Web Site : www.aidsalliance.org

విషయసూచిక


1. ముందుమాట 3
2. పరిచయం 4
3. నిర్వహణా పద్ధతి 5 - 6
4. కార్యకర్తలకు పరిచయపాఠం 7 - 8
5. సమావేశం - 1 9 - 10
విషయం : బాల్యం-బాల్యంలో పిల్లల అవసరాలు - వారి అభివృద్ధి మొదలైన అంశాలు
6. సమావేశం - 2 11 - 12
విషయం : ఎయిడ్స్ వ్యాధిగల పిల్లలలో ఆవేశ పూరితమైన ఆలోచనలవల్ల, ప్రవర్తనల వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలు
7. సమావేశం - 3 13 - 18
విషయం : పిల్లలో సాధారణ ప్రవర్తన - అసాధారణ ప్రవర్తన
8. సమావేశం - 4 19 - 22
విషయం : అనారోగ్యము - ఆరోగ్యము
9. సమావేశం - 5 23 - 30
విషయం : ఎయిడ్స్ బారిన పడిన బాలబాలికలు
10. సమావేశం - 6 31 - 37
విషయం : ఎయిడ్స్‌లో అనుకూల - ప్రతికూల విషయాలు - **జీవన వృక్షం**
11. సమావేశం - 7 38 - 41
విషయం : శక్తి సామర్థ్యాలు - నైపుణ్యం
12. సమావేశం - 8 42 - 45
విషయం : ఎయిడ్స్ బాధితులైన పిల్లలకు మానసిక - సామాజిక సహకారం అందించుట- అనే విషయ వివరణ.

# ముందుమాట

వాసవ్య మహిళా మండలి ఇండియాలోని ఇంటర్నేషనల్ హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ ఎలయన్స్‌కి ఆంధ్రప్రదేశ్‌లో లీడ్ పార్టనర్‌గా 2001 నుంచి 10 స్వచ్ఛంద సేవా సంస్థల అనుబంధంతో 6 కోస్తా ఆంధ్రా జిల్లాలలో హోమ్ & కమ్యూనిటి బేస్డ్ కేర్ & సపోర్ట్ (HCBCS) కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ బారిన పడిన వారికి, కుటుంబ సభ్యులకు, వారి పిల్లలకు వారి జీవన సరళిలో మార్పు తెచ్చుటకు, సమాజం వారి పట్ల చూపే వివక్షత తగ్గించడానికి కృషి చేస్తున్నాము.

హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ కేర్ & సపోర్ట్ కి సంబంధించిన అవగాహన సమాచారం, విద్యావిధానాలు, పౌర సంబంధాల విజ్ఞాన విశేషాలు (IEC) చాలా తక్కువగా ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని వాసవ్య మహిళామండలి, Stay Fit - Feel Good; మంచి ఆరోగ్యానికి మంచి ఆహారం, హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ – కౌన్సిలింగ్, హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ – గోప్యత, Moving Forward అనే 5 పుస్తకాలను ప్రచురించాము.

ఈ కార్యక్రమం ద్వారా మార్చి 2005 వరకు 7,380 మంది హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ బాధిత పిల్లలకి (CAA) సహాయ సహకారాలు అందించాం. ఈ కార్యక్రమం హెచ్.ఐ.వి./ ఎయిడ్స్‌కి గురి అయిన పిల్లల జీవితాలను మెరుగు పర్చటానికి ఉద్దేశించబడింది. ఇందులో ముఖ్యంగా హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ వ్యాధికి గురి ఆయిన మానసిక వేదనకి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. పిల్లల సామాజిక స్థితిగతులు, మానసిక పరిస్థితులని దృష్టిలో ఉంచుకుని హోమ్ & కమ్యూనిటి బేస్డ్ హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ కేర్ & సపోర్ట్ కార్యక్రమం రూపొందించాము. ఈ లక్ష్యాన్ని ప్రాతిపదికగా చేసుకొని హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ పిల్లల సంక్షేమ సేవా కార్యకర్తలకి, ఇతర సిబ్బందికి శిక్షణ ఇచ్చాము.

హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ కి గురి అయిన 6–12 సంవత్సరాల పిల్లల అవసరాలని, మానసిక, సామాజిక స్థితి గతులను దృష్టిలో ఉంచుకుని ఈ Module ని రూపొందించాం. త్వరలోనే హెచ్.ఐ.వి./ ఎయిడ్స్‌కి గురి అయిన 6 సంవత్సరములలోపు పిల్లలకి మానసిక, సామాజిక సహకారం అందిస్తూ సమావేశాలూ, శిక్షణా తరగతులూ నిర్వహించేందుకు మరో రెండు Modules తీసుకొస్తున్నాము.

ఈ Module రూపొందించటానికి తోడ్పడిన NIMHANS బృందానికి అందుకు సహకరించిన పిల్లలకి మా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాము.

జి. రశ్మి
సెక్రటరి
వాసవ్య మహిళా మండలి

# పరిచయం

ఎయిడ్స్ వ్యాధికి గురి అయిన పిల్లలకు, మానసిక–సామాజిక సహకారం అందిస్తూ, వారిలో నిరాశా నిస్పృహలను తొలగించడమే గాక, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందింప జేసే, ప్రణాళికా బద్ధమైన రచనల ఆవశ్యకత చాలా వుంది. ఈ తరహారచనలకు – ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు ప్రబోధితులను చేసే అవకాశం వుంది.

ఎయిడ్స్ గురించి బోధించేటప్పుడు, అవి ఎక్కువగా పెద్దవారికి మాత్రమే బాగా అర్థం అవుతూ వుంటాయి. కొన్ని మాత్రమే, పిల్లలకు బోధపడుతూవుంటాయి. అయితే కేవలం పిల్లలకు, అందులోనూ ఎయిడ్స్ బాధితులైన పిల్లలకు, అక్షర జ్ఞానంగాని, వివేకంగాని లేని పిల్లలకు – బోధపడే విధంగా వుండే రచనల సంఖ్య మన తెలుగులో బాగా తక్కువ అనే చెప్పాలి.

ఆలోటును తీర్చడానికి, ఎయిడ్స్ బారినపడిన పిల్లల బాధలను, సంఘర్షణలను, మనోగత భావాలను – ముందుగా వారికి, ఆ తర్వాత సమాజానికి బోధపడే స్థాయిలో ఈ రచన రూపొందించ బడింది.

ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు – శిక్షణా తరగతులను నిర్వహించే కార్యకర్తలకు ఈ రచన ఒక ఉపకరణంగా పనికి వస్తుంది. ఇది అన్ని వయసుల పిల్లలకూ ఉపయోగపడుతుంది. అయితే ఎక్కువగా 6–12 సంవత్సరాల మధ్య వయసుగల బాలబాలికల కోసం ఈ రచన ఉద్దేశించ బడింది.

"ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు మానసిక – సామాజిక సహకారం" అనే విషయ వివరాలు అందించే ఈ రచన – పిల్లలకూ, పెద్దలకూ, కార్యకర్తలకూ – సదస్సులు – నిర్వహించడానికి ఉద్దేశించ బడింది. ఈ సదస్సులు – నాలుగు రోజులు నిర్వహించాలి. రోజులో 2 నుండి 4 గంటల పాటు ఈ సదస్సులను నిర్వహించాలి. అంటే సగం రోజు అన్నమాట. మొత్తం ఎనిమిది సమావేశాలుగా వీటిని విభాగించాలి. సమయ నిర్ణయాలు – కార్యకర్తలు, కార్యనిర్వాహకులు, పాల్గొనే పిల్లలు – పెద్దలు, సమావేశ స్థలం – ఇత్యాదివి పరిగణలోకి తీసుకుని–అందరికీ అనుకూలంగా ఏర్పాటు చేసుకోవాలి.

ఒక సమావేశంలో – 6–12 సంవత్సరాల వయసు గల పిల్లలు 20 నుండి 25 మంది వరకూ పాల్గొన వచ్చు. తరగతి గదిలో – "ఉపాధ్యాయుడు – విద్యార్థి" సరళిలో ఏర్పాటు చేసుకోవాలి. పిల్లలలో – చాలా తెలివైన వారు, సాధారణమైన తెలివిగలవారు, మందబుద్ధిగలవారు – ఇలా స్థాయీబేధం వుండే అవకాశం వుంది. అందుచేత – ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే కార్యకర్త తన తరగతిగదిలో గల పిల్లల గురించి తెలుసుకుని, వాళ్లకి బోధపడేరీతిలో శిక్షణా తరగతులను, సదస్సులను – నిర్వహించాలి.

నిర్వహణా పద్ధతి

ఈ తరహా శిక్షణా తరగతులను గాని, సదస్సులను గాని – మూసబోసే పద్ధతిలో నిర్వహించ కూడదు. ఇందులో పాల్గొనే పిల్లలు చురుకుతనాన్ని, అవగాహనా శక్తిని, ఉత్సాహాన్ని గమనించి, వారికి అనుకూలమైన పద్ధతినే కార్యకర్త ఎన్నుకోవాలి. అయితే–ఎయిడ్స్ బారిన పడిన పిల్లల కోసం ఇది నిర్వహిస్తున్నాం –" అనే విషయాన్ని మాత్రం, కార్యకర్తలు, సంస్థలు మరచిపోకూడదు.

**గతంలో ఆఫ్రికాలో ఏర్పాటు చేసిన ఈ తరహా శిక్షణా తరగతుల్లో ఆనాటి నిర్వాహకులు కొన్ని ముఖ్యాంశాలు గుర్తించారు.**

- తమ తల్లిదండ్రులలో ఒకరుగాని, ఇద్దరూగాని – ఎయిడ్స్ రోగులు అని నిర్ధారించబడితే – ఆ విషయం పిల్లలకు తెలిస్తే – వారి మనోభావాలు ఎలావుంటాయి? వారి ప్రశ్నల పరంపర ఎలా వుంటుంది? వారిలో కలిగే భయము, పిరికితనము, తల్లిదండ్రులపై వారి స్పందన, సమాజం తమ పట్ల ఎలా ప్రవర్తిస్తుందో అనే సంశయము – ఇత్యాదివి – ఆ పిల్లలలో ఏ స్థాయిలో వుంటాయి?

- తండ్రి ఎయిడ్స్ రోగి–అని నిర్ధారించబడితే, అతనికి సంబంధించిన ఆస్తుల, సంపదల పంపకాల విషయం పరిగణనలోకి తీసుకునే అవకాశంవుంది. ఆ తర్వాత – బాలకార్మికుల సంఖ్య పెరగడం, వెట్టి చాకిరీకి కట్టుబానిసలుగా, పిల్లలు, స్త్రీలు మారి పోయే అవకాశం వుంది.

- ఎయిడ్స్ బారినపడిన వారు, ధనవంతులైనప్పటికీ, వ్యాధి నివారణకు పెద్ద మొత్తంలో ఖర్చులు చేసి, కాలక్రమేణ పేదవారు ఆయ్యే అవకాశం వుంది. ఆ కారణంగా, భవిష్యత్తులో వారి పిల్లలు నిరుపేదలుగా మిగిలిపోయే అవకాశం వుంది.

- యవ్వన దశలోకి అడుగుపెడుతున్న పిల్లలు, తమ తల్లిదండ్రులకు ఎయిడ్స్ వ్యాధి ఎలా వచ్చిందో, వారి నుంచే తెలుసుకోవాలని భావించవచ్చు.

- అనాధలైన ఎయిడ్స్ బాలబాలికలకు – "మానసిక, సామాజిక సహకారం" మాత్రమే అందిస్తే సరిపోతుందా ? వారు ఇంకా ఏమైనా ఇతరులనుంచి ఆశించే అవకాశం వుందా ?

నిర్వహణాపద్ధతి

- ఈ తరహా ఆలోచనలు, విదేశీ బాలబాలికలలోనే కాదు, మన బాలబాలికలలోనూ కలగవచ్చు. ఇలాంటి ఆలోచనల వల్ల – వివక్షత, తాము చేయని తప్పిదానికి తమపై ఒక చెడుముద్ర పడడమేగాక, తమకు ప్రభుత్వం నుంచి గాని, స్వచ్ఛంద సంస్థలనుంచిగాని, ముఖ్యంగా – ఎయిడ్స్ బారిన పడిన పిల్లలబాగోగులు చూసే ప్రత్యేక సంస్థలనుంచిగాని అందాల్సిన సహకారం అందకపోయే ఆస్కారంవుందని, ఆ పిల్లలు భావించవచ్చు.

- బాలుడా – బాలికా అనే వివక్షత, వయస్సు, కులము, పేదరికము, వీధి బాలలు అనే భావము, వ్యభిచారుల పిల్లలు, బాలకార్మికులు – అనే చులకన భావం – పిల్లలలో ప్రబలిపోయే అవకాశం వుంది.

- ఇవన్నీ తెలుసు కోవడం వల్ల, ఈ సమస్య తాలూకా అసలు తీవ్రత మనకు అర్థం అవుతుంది. దీని వల్ల కార్యకర్తలు, పిల్లల పట్ల మరింత జాగరూకతతోవుంటారు. వారిని మరెంత క్రమశిక్షణతో చూడాలి, వాళ్ల అభిమానం దెబ్బతినకుండా ఎంత సున్నితంగా, సుహృత్‌భావంతో వుండాలి– అని కార్యకర్తలు ఆలోచించే అవకాశం వుంది. నిజానికి ఎయిడ్స్ వ్యాధి వల్ల కలిగే శారీరక బాధలకంటే, సామాజిక – మానసిక విషయాల సంఘర్షణే పిల్లలను మరింత కృంగదీస్తుంది.

# కార్యకర్తలకు పరిచయ పాఠం

ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు మానసిక – సామాజిక సహకారం అందించడానికి, కార్యకర్తలలో – బహువిధక్రమశిక్షణ, శిశుసంరక్షణా పద్ధతులు, సాంఘిక సేవా కార్యక్రమాల నిర్వహణలో మెలకువలు, మాతాశిశు ఆరోగ్య అభివృద్ధి, న్యాయం, చట్టపరమైన బాలల హక్కులు ఇత్యాది విషయాలపై, కనీస ప్రాథమిక అవగాహన వుండాలి. కార్య కర్తలు – గ్రామస్థాయి నుంచి, అత్యున్నత అభివృద్ధిపథంవేపు నడక సాగించే ఓర్పు, పట్టుదల కలవారైవుండాలి. అప్పుడే ఈ సమస్యలకు సామరస్యంగా ఆలోచించి, ఆచరించి – పిల్లలకు బోధించే అవకాశం కార్యకర్తకు వుంటుంది.

- కార్యకర్తకు సమస్యల పట్ల చురుకైన అవగాహన వుండాలి.
- ఎయిడ్స్ బాధితులైన పిల్లలకు కావల్సిన మానసిక – సమాజిక అవసరాలు తెలిసి వుండాలి.
- ఎయిడ్స్ వ్యాధి ప్రాథమిక లక్షణాలు, హెచ్.ఐ.వి అంటే ఏమిటి అనే వివరాలు, మన ప్రాంతీయ ఆరోగ్య పరిస్థితి, ఏ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశాలు వున్నాయి. ఇప్పుడు ఏ వ్యాధులు ప్రబలి వున్నాయి – అనేవివరాలు తెలిసి వుండాలి. అంతే గాక – కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు, జననమరణాలు, విద్య, అనాథ శిశువులు, శిశు ఆరోగ్యము– ఇలా అనేక విషయాల సమగ్ర స్వరూపం గాకపోయినా, సంగ్రహస్వరూపమైనా కార్యకర్త తెలుసుకోవాలి.
- ఎయిడ్స్ సోకిన పిల్లలపై సామాజిక వివక్షత, న్యూనత, తరతమభేదాలు కించపరచే పరిస్థితి – ఇత్యాదివి కూడా కార్యకర్త తెలుసుకుంటూ వుండాలి.
- కథలు చెప్పడం, రంగస్థలంపై నటించడం, పాటలు పాడడం, రకరకాలు ఆటలు ఆడడం, బొమ్మలు గీయడం – ఇలా అనేకానేక సాంస్కృతిక – సృజనాత్మక కార్యక్రమ నిర్వహణలో కనీస పరిజ్ఞానం వుండాలి, అభిరుచివుండాలి. ఈ తరహా ఆటపాటల వల్ల పిల్లలను బాగా ఆకట్టుకోవచ్చు.
- పిల్లల ప్రవర్తనల్లో వైవిధ్యాన్ని, వైరుధ్యాన్ని గ్రహించేందుకు కార్యకర్త ప్రయత్నించాలి. ఒక్కోసారి వారి ప్రవర్తనల వల్ల – వారికి ప్రమాదం కలగవచ్చు లేదా ఇతరులకు ప్రమాదం కలుగవచ్చు.
- పిల్లల సమస్యలను, వారి దృష్టితోనే, వారి మధ్యనే వుంటూ గ్రహించాలి. వారికి ఈ క్రింది విషయాలు అవగాహన అయేలా తెలియజేయాలి.

# కార్యకర్తలకు పరిచయపాఠం

1. ముందుగా పిల్లలంతా ఒకరికొకరు పరిచయం చేసుకోవాలి. ఒకరి సరదాలు, ఇష్టాలు ఒకరికొకరు చెప్పుకోవాలి.

2. క్లిష్టపరిస్థితుల్లో, తమనితాము ఏ విధముగా సంసిద్ధపరుచుకోవాలి – ఎలామలుచుకోవాలి – అనేది కార్యకర్త బోధపరచాలి.

3. పిల్లలలో వుండే అతిసాధారణ, అసాధారణ, ప్రమాదభరిత ప్రవర్తనలను కార్యకర్త గ్రహిస్తూ, వారిలో వారు గ్రహించే విధంగా తెలియజేయాలి.

4. హెచ్. ఐ. వి / ఎయిడ్స్ కారణంగా ఎదురయ్యే రకరకాల అనారోగ్య పరిస్థితులు వారికి తెలియచెప్పాలి. తమకు తామే గ్రహించుకునేటట్లు చెయ్యాలి.

5. ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు మానసిక – సామాజిక సహకారం అందించడంతో బాటు, వారికి అందులో సాధక బాధకాలను వివరించి చెప్పాలి.

6. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులైన పిల్లలు ఏం పోగొట్టుకుంటారో, సామాజిక పరంగా, ప్రభుత్వపరంగా ఏమి లబ్ధిపొందుతారో తెలియజెప్పాలి.

7. జీవితం ఎంత విలువైనదో, దాన్ని ఎంత సమర్థవంతంగా తీర్చిదిద్దుకో వచ్చో పిల్లలకు వివరించాలి.

8. ఇప్పుడు నిర్వహిస్తున్న – "ఎయిడ్స్ బారిన పడిన పిల్లలు వారికి అందించవలసిన మానసిక, సామాజిక సహాయసహకారాలు–" అనే విషయాన్ని, సవివరంగా తెలియజెయ్యాలి.

మొదటి సమావేశం

## విషయము : బాల్యం - బాల్యంలో పిల్లల అవసరాలు - వారి అభివృద్ధి మొదలైన అంశాలు

ఈనాటి సమావేశం, ఇందులో తెలియజేసే విషయాలు సూచన ప్రాయంగా పిల్లలకు కార్యకర్త తెలియజేయాలి. అలా తెలియజేస్తున్నప్పుడు - వారి మనోభావాలను, ఆసక్తిని కార్యకర్త గ్రహించే ప్రయత్నం చెయ్యాలి.

వారి వారి పేర్లు, తల్లిదండ్రుల వివరాలు, ఆర్థిక పరిస్థితి, పుట్టిన తేది, ఇష్టమైన విషయాలు, అయిష్టమైన విషయాలు, ఆలోచనలు, అభిప్రాయాలు మొదలైనవి, కార్యకర్త - బాలబాలికల నుంచి తెలుసుకోవాలి.



- బాల్యం గురించి
- బాలబాలికల అభివృద్ధికి సంబంధించిన ప్రాథమిక విషయాల గురించి
- వాళ్ల అవసరాలు తెలుసుకుంటూనే అందులో సాధారణమైనవి, అసాధారణమైనవి గ్రహించాలి,
- విద్య, వైద్యం, ఆహారం, ప్రేమ, అభిమానం - మొదలైన వాటి గురించి - వివరించాలి

# మొదటి సమావేశం

వయసుకు సంబంధం లేకుండా అవసరం అయ్యే విషయాలు కొన్ని వుంటాయి. అవి బయటకు చెప్పుకోలేనివిగా కూడా వుండవచ్చు. ఆత్మాభిమానం దెబ్బతినడం, అవకాశాలు రానిపరిస్థితులు, అవకాశాలు వచ్చినా మోసగింపబడడం – ఇలాంటివి పిల్లల మనసుల్లో దాగివుంటాయి.

వయసుకు సంబంధించిన కొన్ని ప్రత్యేకమైన అవసరాలు వుండవచ్చు. అందులో శారీరక వాంఛలు, భావాలు, అభిప్రాయాలు వున్నా, మొహమాటం కారణంగా వాటిని వ్యక్తీకరించ లేక పోవడం, డబ్బు అవసరాలు, కౌన్సిలింగ్ అవసరాలు, స్వతంత్రంగా వ్యవహరించాలనే కోరిక – ఇలా ఎన్నో.

- ఇతరుల పట్ల విశ్వాసము, ఆత్మీయత, తనమీద తనకు ఆత్మ విశ్వాసము, బాలల ప్రాథమిక హక్కులు
- ఆరోగ్యకరమైన ఆలోచనలు, సహజమైన మానసిక అభివృద్ధికి దోహదంచేసే అనుకూలమైన పరిసరాల అవసరం – వంటి విషయాలను, "ప్రశ్న–జవాబు" పద్ధతిలో పిల్లలకు వివరించవచ్చు. వారిలో ఆలోచనలను కలగజేయవచ్చు. పిల్లలు జవాబులు చెప్పే పద్ధతిని గ్రహిస్తే – వారు అనుకూలంగా దేనికి స్పందించారు – విరుద్ధంగా దేనికి స్పందించారు. వెంటనే వేటికి జవాబులు చెప్పారు. బాగా ఆలోచించి వేటికి జవాబులు చెప్పారు, వేటికి జవాబులు చెప్పలేదు – చెప్పలేకపోయారు – ఇత్యాది వివరాలు కార్యకర్త – తన పరిశీలన వల్ల గ్రహించవచ్చు. పిల్లల్లో ప్రతిస్పందనలను, పేరుపేరునా, కార్యకర్త వేరేగా రాసుకుంటూ వుండాలి.

  కార్యక్రమం పూర్తి అయ్యాక, కార్యకర్త – పిల్లల ప్రతిస్పందనలను విశ్లేషించాలి. ఈ పద్ధతి ద్వారా, తన పర్యవేక్షణలో వుండే పిల్లలందరి మనోభావాలనూ, కార్యకర్త – తెలుసుకోగలుగుతాడు.

  పిల్లలంతా ఉత్సాహ భరితంగా వుండాలంటే, ఈ సమావేశాన్ని అరవై నిమిషాలలో – అంటే, ఒక గంటలో పూర్తి చేయాలి. సమయపాలన చాలా ముఖ్యం. పిల్లలలో హుషారు, చురుకుతనం, సరదా నవ్వులు – వీటినిబట్టి, కార్యకర్త తన నిర్వహణ బాగా చేశాడా లేదా – అనేది, తనకుతనే తెలుసుకోగలుగుతాడు. పిల్లలను బలవంతపెట్టి జవాబులు, అభిప్రాయాలు రాబట్టకూడదు. వారు స్పందనతో – ముందుకు వచ్చేటట్టు, కార్యకర్త ప్రవర్తించాలి.

రెండవ సమావేశం

## విషయం : ఎయిడ్స్ వ్యాధిగల పిల్లలలో ఆవేశ పూరితమైన ఆలోచనలవల్ల, ప్రవర్తనల వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలు

ఆలోచనలలోనూ, ఆచరణలలోనూ, తీవ్రధోరణులను కలిగి వుండి, అనేక దైనందిన సమస్యలను ఎదుర్కొంటూ వుండే పిల్లలకు సంబంధించిన సమావేశం ఇది. ఇందులో ప్రణాళికా బద్ధమైన సూచనలు వున్నాయి.



- తమ దైనందిన జీవితంలోనూ, కొన్ని ప్రత్యేక పరిస్థితులలోనూ, పిల్లలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను, ఒక కాగితంపై రాసుకోవాలి. ఆ కాగితం సమావేశం నిర్వహించే కార్యకర్తకు ఇవ్వాలి.

# రెండవ సమావేశం

- కార్యకర్త ఆ విషయాలను, అక్కడికక్కడే చదివి, పరిష్కారమార్గాలను అన్వేషించాలి. పిల్లలతో కలసి వారి ఆలోచనలను పంచుకోవాలి.

- పిల్లలు రాసిన సమస్యలకు, వారినుంచే పరిష్కారాలను రప్పించే ప్రయత్నాలను కార్యకర్తచెయ్యాలి. వారిని కూడా బాగా ఆలోచించమని ప్రోత్సహించాలి.

- రకరకాల నిర్వహణా పద్ధతులను ఉపయోగించాలి. పాల్గొనే వారి ఆలోచనలనూ వినాలి. పిల్లలతో, వారి హావభావాలతో, నాటిక, ఏకపాత్రాభినయం వంటివి నిర్వహిస్తే మరింత బావుంటుంది.

ఏ సమావేశానికి ఎంత సమయాన్ని కేటాయించాలనేది, కార్యకర్త నిర్ణయించవచ్చు. పాల్గొనే పిల్లల సంఖ్య వారి వారి మనోభావాల వ్యక్తీకరణ, అనేది అతిముఖ్యం, అయితే పిల్లల మనోభావాలు మాత్రం దెబ్బతినకుండా చూసుకోవాలి.

ఈ సమావేశంలో మిగతా అందరి పిల్లలతో బాటూ వుంటూనే, ఏ రకమైన ఆసక్తి, ఉత్సాహం చూపించకుండా, నిశ్శబ్దంగా, కాస్త ఎడంగా, భయం భయంగా వండే పిల్లలను కార్యకర్త గుర్తించాలి. ఆ తర్వాత తాపీగా వారిని ఏకాంతంగా ప్రశ్నించాలి. సున్నితంగా అడిగి వారికి ధైర్యం చెప్పాలి. వారి పట్ల దయగా, ప్రేమగా ప్రవర్తించాలి. కోపం, భయంపెట్టడం - వంటివి చేయకూడదు. కార్యకర్తలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

# మూడవ సమావేశం

## విషయం : పిల్లలలో సాధారణప్రవర్తన – అసాధారణ ప్రవర్తన.

ఈ సమావేశంలో పాల్గొనే పిల్లలను సునిశితంగా పరిశీలించాలి. అందరిలాగే వుండేవారు కొందరైతే, తీవ్రమైన, అసాధారణమైన, మానసిక ఉద్రిక్తతలతో ప్రవర్తించే వారు మరికొందరు – ఇలా వైవిధ్య భరితమైన పిల్లలు వుండవచ్చు. కార్యకర్త ఇవన్నీ గమనించాలి.



# మూడవ సమావేశం

ఏ తరహా పిల్లలయినా, వారందరికీ రకరకాల కథలు చెప్పాలి. అవి నవరసభరితంగా – అంటే అన్ని రకాల భావాలనూ పండించేవిగా వుండాలి. హాస్యరస ప్రధానమైనవి కొంచెం ఎక్కువగా చెప్పాలి. మనుషులలో రకరకాల గుణగణాలు, సామాజిక పరమైన కట్టుబాట్లు – ఇలావైవిధ్యంగా వుండే కథలు చెప్పాలి. అవి వింటున్నప్పుడు, అందరి భావోద్రేకాలనూ నిశితంగా పరిశీలించాలి. ఎవరెవరి స్పందనలు ఏ ఏ రకంగా వున్నాయో. వేరేగా రాసుకోవాలి.

వారికి చెప్పే కథలలో వర్తమానానిక, వాస్తవానికీ సంబంధించిన అంశాలు వుండాలి. అలాంటి కథలు వింటూ, అయిష్టంగా ముఖం పెట్టేవారు కొందరు వుండవచ్చు. ఇంకొందరు ఉత్సాహంగా "మేం కూడా కథలు చెబుతాం" – అంటూ ముందుకు రావచ్చు. అప్పుడు వారిని ప్రోత్సహించండి. మిగతా పిల్లలందర్నీ చప్పట్లు కొట్టమనండి. కథ చెబుతానని అన్న బాలుణ్ని లేక బాలికను మరింత ఉత్సాహపరచి – కథ చెప్పమనండి.

వారు ఎన్నుకున్న విషయం, అందులో పాత్రలు, కథ చెప్పేటప్పుడు వారిలో సంతోషం–బాధ–కోపం–ఈర్ష్య–కనుచూపులో క్రౌర్యం– ఇలా రకరకాలు భావ ప్రకటనలను, కార్యకర్త నోట్ చేసుకుంటూ వుండాలి. ఇందువల్ల ఆ బాలుడు లేక బాలిక సైకాలజీ (మనోగత భావం) కార్యకర్త గ్రహించవచ్చు.

ఈ తరహా భావ ప్రకటనల్లో – ఊహాత్మకమైన భావం వుందా–లేక–వ్యూహాత్మకమైన భావం వుందా అనేది గ్రహించడానికి–"Deelements and Prochaska" అనే పద్ధతిని అనుసరిస్తారు. సమావేశ ప్రారంభానికి ముందు పిల్లలలో కనిపించే ప్రవర్తన, చూపు, ఆలోచన ఎలావుంది ? ..... సమావేశ సమయంలో – ఎలావుంది ?..... సమావేశం పూర్తి అయిపోయాక వారి ప్రవర్తన ఎలావుంది? చెప్పుకో దగ్గ మార్పు వుందా ? – ఆ మార్పు "ఫరవాలేదు" స్థాయిలో వుందా ? కాస్త విపరీత ధోరణిలో వుందా ? లేక తీవ్రధోరణిలో వుందా? – ఇది కార్యకర్త గ్రహించాలి.




కథగాని, సంఘటనగాని వారికి చెప్పేటప్పుడు, అది వర్తమాన పరిస్థితులకు దర్పణంలా వుండాలని వారు భావిస్తున్నారా? ఊహాతీతమైన, అభూతకల్పనలమయంగా వుండాలని వారు భావిస్తున్నారా – అన్నది కార్యకర్త గ్రహించాలి.

# మూడవ సమావేశం

ఈ సమావేశాలలో పాల్గొనే పిల్లలు – బాగా పేదవారు, దిగువ మధ్య తరగతికి చెందినవారు, అనాధలు, చెప్పుకో దగ్గ బాధ్యతలు వహించే పెద్దవారు లేనివారు – ఇలాంటి వారే ఎక్కువగా వుంటారు.

వారిని అడిగే ప్రశ్నలు కూడా – వాస్తవాలకు చేరువగా వుండాలి

ఉదాహరణకు – మీరు త్రాగేనీరు ఇంటినుండి తెచ్చుకుంటున్నారా? పాఠశాల ఆవరణలో గాని, పరిసరాలలో వుండే ఇతరుల ఇళ్లనుండి తెచ్చుకుంటున్నారా ? ఆ నీరు – చెరువు, బావి, బోరు, కుళాయి మొదలైన వాటి నుండి తెచ్చినదా? ఫిల్టర్ వాటరా? సీసాలలో అమ్మేనీరా ? – అలా మీరు నీరుసేకరించేటప్పుడు కొళాయి, బావి, బోరు, చెరువు ఇత్యాది చోట్ల – తగువులు, కొట్లాటలు, తిట్లు, తిట్టుకోడాలు వంటివి జరుగుతుంటాయా ? ఆ తగవులకు కారణం – కులమా ? పేదరికమా? ఆడా – మగా – అనే తేడానా? దీర్ఘకాలిక వ్యాధులు కలిగి వుండడమా ? ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్నారనా? బడికి సరిగా వెళ్ళడం లేదనా? వ్యభిచారుల పిల్లలనా... ఇలా ఎన్నో కారణాలు వుంటాయి... వాటిని ఎంతో ఓపికతో, సహనంతో, నేర్పుతో పరిశీలించాలి – కార్యకర్త.



పై విషయాలను గ్రహించి, పరిష్కార మార్గాలను కార్యకర్త అన్వేషించాలి. తర్వాత ఆచరణలో పెట్టాలి. కార్యకర్తకు–

- ❖ ముఖ్య విషయాలలో నిర్ణయం తీసుకునే దృష్టి వుండాలి.
- ❖ ప్రమాద రహితమైన కార్యచరణ వుండాలి.
- ❖ మానసిక, సామాజిక, ఆర్థిక విషయాలతో బాటు, పరిసరాలు పర్యావరణ పరమైన ప్రభావాలు కూడా పిల్లలపై వుండే అవకాశం వుంటుంది – అని కార్యకర్త గ్రహించాలి.

బోధించే అనేక నమూనాల ప్రభావం వల్ల, వ్యక్తి గతంగా బాలబాలికల ఆలోచనలలో మార్పువస్తుంది. వివిధ వయసులు గల బాలబాలికలు, అభివృద్ధి పథంవేపు సహజంగానే అడుగులు వేస్తారు. ఏ తరహా శిక్షణ గాని, సమావేశంగాని, తరగతి నిర్వహణగాని, ఉపన్యాసంగాని, వ్యాసంగాని – పిల్లలను ఆత్మవిశ్వాసంతో అభివృద్ధి పథంవేపు నడిపించేవిగా వుండాలి. అలాగే, ఈ తరహాబోధనా పద్ధతులు, తప్పకుండా తమను విజయపథంవైపు నడిపిస్తాయని బాలబాలికలు నమ్మాలి. అంటే ఈ నమూనాలలో అంతవిలువ వుండాలి.

కౌమార దశ (టీన్ ఏజ్) లో బాలబాలికలు మనను, ప్రవర్తన వైవిధ్యభరితంగానే వుంటాయి. వారిలో కలిగే వివిధ భావజాలాలు వారిలోనే వుండి వారిని ఉక్కిరి బిక్కిరి చేస్తూంటాయి. తమలో భావాలను ఇతరులతో పంచుకునేందుకు వారు బిడియపడతారు. అంచేత వారు ఎక్కువగా నిశ్శబ్దాన్ని ఆశ్రయిస్తారు. అంతమాత్రాన వారిని తక్కువ అంచనా వేయరాదు. వారిపై వివక్షత చూపకూడదు. అలా వారిలో సంకోచభావన పెంచకూడదు. ఇందు వల్ల వారిలో అభద్రతాభావం చోటు చేసుకునే అవకాశంవుంది. అందుచేత కార్యకర్తలు, ఈ తరహా పిల్లలతో చాలా జాగ్రత్తగా ప్రవర్తించాలి. వారిని ప్రేమగా, అభిమానంగా చూస్తూ, వారిలో చెలరేగే భావాలను, వారి ద్వారానే గ్రహించాలి. పరిష్కారమార్గాలను సూచించాలి. అంతేగాని, వారి పట్ల నిర్లక్ష్యభావన చూపరాదు.

ఈ సందర్భంలో – ఎక్కువ ఆపదకలిగించే (High Risk) ప్రవర్తనల గురించి మాట్లాడాలి. కిశోర ప్రాయం(యవ్వనదశ) లో బాలబాలికలలో ఈ తరహా ‘అలజడి’ సహజమే ! దీనిని “మెదడులో సంఘర్షణ” గా అభివర్ణించవచ్చు. (Brain Storming) ఈ భావపరంపరను నమోదు (Listing) చేయగలగాలి. ఎటూ తేల్చుకోలేక పోవడం, గడియగడియకూ మారే మనసు, హైరిస్క్ ప్రవర్తన వంటి కారణాల వల్లనే బాలబాలికలలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వచ్చే అవకాశాలు కలుగుతున్నాయని, నిపుణులు

# మూడవ సమావేశం



అంటున్నారు. ఎంతటి బాధనైనా అనుభవిస్తారుగాని, ఎయిడ్స్ రావడానికి అసలు కారణాలు చెప్పడానికి మాత్రం నిరాకరిస్తారు – ఎక్కువ శాతం పిల్లలు. వారి నుంచి అసలు కారణం రప్పించడానికి, కార్యకర్తలు ఎట్టి పరిస్థితిలోనూ, 'అతి'గా ప్రవర్తించకూడదు. వారి మనసు గాయపరచకూడదు. వారిని అభిమానించి, ప్రేమించి, లాలించి, అతి సున్నితంగా "అసలు విషయాలు" రాబట్టాలి.

అందుచేత – వారి చేతనే హాస్యకథలు చెప్పించి, నాటికలు, ఏకపాత్రలు వేయించి, పాటలు పాడించి, వారి మనసులో మాటను బయటకు వచ్చేలా చేయాలి.

ఈ విషయాలపై, బాలబాలికలతో చర్చలు జరిపించాలి. వారికివున్న పరిజ్ఞానంతోనే వారు చర్చిస్తారు. ఉపన్యసిస్తారు. అలా వారు మాట్లాడడం వల్ల, నటించడం వల్ల –వారికి ఎయిడ్స్‌పై గల భావం అభిప్రాయం బయటపడుతుంది. వారికి వున్నది – శాస్త్రీయ అవగాహనా లేక మిడిమిడి జ్ఞానం మాత్రమేనా – అన్నది కూడా కార్యకర్త గ్రహించవచ్చు. వారి మాటలలో, ఉచ్చారణలో, భావప్రకటనలో వుండే, వారి మనసులో మాటను, కార్యకర్త అతి చాకచక్యంగా అర్థంచేసుకోవాలి.



మూడవ సమావేశం

# అధిక ప్రమాద భరిత ప్రవర్తనలు

(High Risk Behaviors)

ప్రవర్తన (Behavior)
↓
ఇష్టాలు - కోరికలు (Choices)
↓
CAA / CIA
↓
ప్రవర్తనలు (Behavior)

HIV

ఇందులో పాల్గొనే బాలబాలికలు, ఈ క్రింది విషయాలలో ఏదో ఒక దాని గురించి వ్రాయాలి.

- ❖ ఏదేనా పొందడానికిగాని, పోగొట్టుకోడానికి గాని, తన ప్రవర్తన ఎంత వరకూ కారణం ?
- ❖ తమను గర్వించేలా చేసిన తమ ఒక ప్రవర్తన
- ❖ అందరూ మెచ్చుకునే విధంగా వుండే - ఏదో ఒక తన ప్రవర్తన

మెచ్చుకునే ప్రవర్తనలు, ఆశించే ప్రవర్తనలు, తమ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే ప్రవర్తనలు - వీటిలో ఏదో ఒకటి ఎన్నుకొని, దాని గురించి రాయాలి. అలా ఎంచుకోడానికి కారణం కూడా రాయాలి.

నాల్గవ సమావేశం

## విషయం : అనారోగ్యము - ఆరోగ్యము

ఇప్పటికే మనం హెచ్.ఐ.వి / ఎయిడ్స్ అనే మాటల్ని చాలా సార్లు విన్నాం. ఇది పెద్దల సమస్యా, బాలబాలికల సమస్యా అనేది చర్చించేందుకు ముందుగా, ఈ హెచ్.ఐ.వి. / ఎయిడ్స్‌కు సంబంధించిన శాస్త్రీయ విషయాలు, వివరంగా మనం తెలుసుకోవాలి.

ప్రాణికోటికి – "ఆరోగ్యము–అనారోగ్యము" అనేవి అనివార్యమైనవి. అనారోగ్యం అనేది – తక్కువగానో, ఎక్కువగానో, ప్రమాదకరంగానో, దీర్ఘకాలికంగానో, స్వల్ప కాలికంగానో, వర్తమానపరంగానో, తాత్కాలికంగానో – ఏదో ఒకలా తప్పదు. కొన్ని అనారోగ్యాలు, చికిత్సకు లొంగేవి అయితే, కొన్ని మొండి జబ్బులుగా, ఎప్పటికీ తగ్గనివిగా వుంటాయి. కొన్ని తాత్కాలికంగా ఉపశమానాన్ని ఇస్తాయి. కొన్ని పూర్తి ఆరోగ్య పరిస్థితికి చేరకపోయినా, జీవిత కాలాన్ని పెంచి, మరికొంత ఎక్కువ కాలం బతికేందుకు అవకాశం ఇస్తాయి. "అనారోగ్యము–చికిత్స" ఈ రెండూ పరస్పర అనుబంధం గలవి.



# నాల్గవ సమావేశం



# నాల్గవ సమావేశం

ఏ వ్యాధి అయినా త్వరగా తెలుసుకుని, సక్రమ చికిత్స పొందితే త్వరగానే ఆ వ్యాధినుంచి విముక్తులం అవుతాం. ప్రస్తుతం వున్న అనారోగ్యాలలో, హెచ్.ఐ.వి./ఎయిడ్స్ అనేది ప్రథమ స్థానంలో వుంది. ఏరకమైన చికిత్సా పొందకుండా, నిర్లక్ష్యం చేస్తే, తొందరలోనే ఆరోగి మరణించే ప్రమాదంవుంది. అందుచేత హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ గురించి ప్రతి ఒక్కరికీ సవివరంగా తెలియాలి. తెలియజెప్పాలి. అందరూ తెలుసుకునేటట్లు చేయడం అందరికీ అవసరం. ఇది అందరి కర్తవ్యం.

ఈ సందర్భంలో, బాలబాలికల చేత ఒక చక్కటి నాటికవంటిది వేయించవచ్చు.

ఒక క్లినిక్ అందులో డాక్టర్‌గారు. ఆయన దగ్గరకు ఒక పేషెంట్ రావడం, డాక్టర్ గారు పరీక్షలు చేయడం – లేబొరెటరీలో రక్త పరీక్షలు – రోగనిర్ధారణ – కౌన్సిలింగ్ – చికిత్స – ఇత్యాది దృశ్యాలను – తక్కువ సంభాషణలతో – నటింపచేయవచ్చు.

దీనినే ఏకపాత్రగా, ఒకే ఒక్క బాలుడు లేక బాలిక – చేత డాక్టరు–పేషెంట్ – రెండు పాత్రలనూ ఒక్కరే నటించి రక్తికట్టించవచ్చు. తన అనుభవాలు, భయాలు, ఇంజక్షన్ ఇచ్చేముందు – కెవ్వున – కేక – ఇత్యాదివి పిల్లల చేత నటింపచేయవచ్చు.

హెచ్.ఐ.వి/ఎయిడ్స్ – ఎలా వ్యాప్తి చెందుతోంది–ఈ వ్యాధి ఎక్కుగా పిల్లలను, స్త్రీలను బలిగొంటోంది – ముఖ్యంగా ఇంటి యజమాని ఇష్టానుసార ప్రవర్తనల వల్ల – పసిపిల్లలు ఎలా ఎయిడ్స్ రోగులుగా మారి, యమయాతనలు అనుభవించి, దుర్భరమరణం పొందుతున్నారు. అనేది, ఎంతో బాగా, నేర్పుగా ప్రదర్శించవచ్చు. ఇలాంటి ప్రదర్శన వల్ల, విశేష ప్రచారం కూడా అవుతుంది.

- ❖ రక్షణ కవచం (కండోమ్, నిరోధ్) లేకుండా, ఎక్కువ మందితో లైంగిక సంబంధాలు పెట్టుకోవడం–
- ❖ ఒకరికి వాడిన సూది – సిరెంజ్‌లనే, వేరొకరికి వాడడం –
- ❖ ప్రమాదకర పరిస్థితుల్లో, రోగికి ఎక్కించే రక్తం–హెచ్.ఐ.వి. రహితమైనది అని నిర్ధారించకుండా ఎక్కించడం –

ముఖ్యంగా ఈ మూడు విషయాలనూ, విస్తృతస్థాయిలో, సశాస్త్రీయంగా చర్చించాలి. ప్రమాదస్థాయిలో వుండే, విపరీత ప్రవర్తనలు గల వ్యక్తులకు చెప్పేముందు కార్యకర్త చాలా జాగ్రత్తగా, భయపెట్టే విధంగా గాక, సాధారణ స్థాయిలో చెప్పాలి. పైన చెప్పిన మూడు కారణాలను ఇలా వివరించుకోవచ్చు.

# నాల్గవ సమావేశం

మనసులో కలిగే కోరికలను స్వాధీనంలో వుంచుకోవాలి. తనను తాను అదుపులో వుంచుకోవాలి. మరీ తప్పదు – ఇది అనివార్యం అనుకున్నప్పుడు – విధిగా – రక్షణ కవచం వాడాలి. అపరిచిత వ్యక్తితో శృంగారం ప్రమాదహేతువు – అని గ్రహించాలి.

తనను తాను అదుపులో వుంచుకుంటే – లైంగిక పరంగా ఎయిడ్స్ రాదు. గానీ, డాక్టర్లు, నర్సులు – తమ విధి తాము సరిగా నిర్వహించక, నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తే – అమాయకుడైన వ్యక్తి, ఎయిడ్స్‌కి బలిఅయిపోతాడు.

అందుచేత – డాక్టర్లు, నర్సులు, తదితర సాంకేతిక నిపుణులు – ఒకరికి వాడిన సూదులు, సిరింజ్‌లు– రెండోవారికి వాడకుండా జాగ్రత్త పడాలి. అలాగే హెచ్.ఐ.వి.తో కలుషితంకాని రక్తాన్నే, అవసరం అయినవ్యక్తికి ఎక్కించాలి. ఈ విధానాలను విధిగా సంబంధిత వ్యక్తులు పాటించాలి.

హెచ్.ఐ.వి. కారణంగా మానవశరీరంలో ప్రకృతి సిద్ధంగా వుండే రోగనిరోధక శక్తి బలహీనపడుతోంది. ఆ బలహీనత కారణంగా, అనేక రోగకారక క్రిములు, శరీరంపై దాడిచేసి ఆరోగిని పూర్తిగా నీరసపరిచి, చివరకు మృత్యువుపాలు చేస్తున్నాయి.

హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ ఎక్కువ శాతం లైంగిక పరమైన అక్రమ కార్యకలాపాల వల్ల వస్తున్నది. అయితే కొన్ని సందర్భాలలో ఎయిడ్స్ రోగి అయిన తల్లి ద్వారా, పుడుతూనే బిడ్డకు కూడా ఈ వ్యాధి వస్తున్నది.

అ కారణంగా, తన ప్రమేయం ఏ మాత్రం లేక పోయినా, ఒక పసికందు ఎయిడ్స్ రోగిగా అవడం – చాలా దురదృష్టకరం.

అందుచేతనే నేడు "ఎయిడ్స్ బారిన పడిన బాలబాలికలకు మానసిక, సామాజిక సహాయ సహకారాలు" ఎంతైనాకావాలి.

ఆరోగ్యము (Health) ⟶ అనారోగ్యము (Illness)

జీవితం (Life) ⟶ మరణము (Death)

ఐదవ సమావేశం

## విషయము : ఎయిడ్స్ బారిన పడిన బాలబాలికలు (CAA)

ఈ సమావేశ ప్రారంభంలో, గతంలో చర్చించిన విషయాలను తిరిగి ఒకసారి పునశ్చరణ చేయడం మంచిది. ఆ తర్వాత ఈ క్రింది విషయాల గురించి వారికి తెలిసినది, విన్నది, జ్ఞాపకం వున్నవి – వివరంగా రాయమని చెప్పండి.

- ❖ CAA ఈ మూడు అక్షరాలను వివరంగా – ఏ అక్షరానికి ఏమాట – అనేది రాయండి.
- ❖ బాలబాలికలపై HIV/AIDS ప్రభావం ఏమిటి ?
- ❖ CAA – అనగా ఎవరు ?
- ❖ CAA – సభ్యులు ఎదుర్కొనే సమస్యలు ఏమిటి ? దానికి కారణం ఏమిటి?
- ❖ ఈ వివరాలను బాలబాలికలు రాసిన తర్వాత – ఈ క్రింది విషయాల గురించి, వారికి సాధ్యమైనంతగా బోధపడేటట్టుచెప్పండి.
- ❖ HIV పాజిటివ్ అయిన తల్లిదండ్రుల పిల్లలు
- ❖ HIV పాజిటివ్ అయిన తల్లిదండ్రులు మరియు బంధువులు గల పిల్లలు
- ❖ HIV తో జీవిస్తున్న బాలబాలికలు, HIV పాజిటివ్ అయిన తల్లిదండ్రులతో కలిసి జీవిస్తున్న బాలబాలికలు, విడిగా వేరే వారి అండన జీవిస్తున్న పిల్లలు.
- ❖ HIV పాజిటివ్ అని నిర్ధారణ అయిన బాలబాలికలు.
- ❖ తల్లిదండ్రులు HIV పాజిటివ్ అయిన కారణంగా, వారి ఆదరణ, ప్రేమ అభిమానం పొందని బాలబాలికలు.



ఐదవ సమావేశం

❖ తల్లిదండ్రులు HIV పాజిటివ్ అయిన కారణంగా – ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ సమస్యల వలయంలో చిక్కుకున్న బాలబాలికలు.

❖ HIV/AIDS కారణంగా వివిధ స్థాయిల్లో – అనాధలుగా మారే పిల్లల వివరాలు – ఇలా సేకరించవచ్చు.

- తల్లిదండ్రులలో ఒకరు మాత్రమే వున్నవారు – అనాధల వంటి వారు
- తల్లిదండ్రులు ఇద్దరూ HIV/AIDS బాధితులైతే వారి పిల్లలు – భవిష్యత్ అనాధలు
- ప్రత్యక్ష అనాధలు – తల్లిదండ్రుల ఇద్దరూ HIV పాజిటివ్ అయితే.
- పరోక్ష అనాధలు – బంధువులలో ఒకరు లేక కొందరు HIV పాజిటివ్ అయితే
- పిల్లలలో HIV పాజిటివ్ స్థాయి
- పిల్లల్లో HIV నెగెటివ్ స్థాయి

**పై వివరాలలో**



- అనాధ – అంటే – తల్లిదండ్రులిద్దరూ చనిపోయిన వాడు – అని అర్థం
- అనాధ వంటి వాడు – అంటే – తల్లిదండ్రులలో ఏ ఒకరో బతికి వున్నవాడు అనిఅర్థం.
- ఉమ్మడి కుటుంబంలో అనాధ – తల్లిదండ్రులు ఇద్దరూ మరణించగా మిగిలిన కుటుంబ సభ్యులతోగాని, దూరపు బంధువులతో గాని కలిసి జీవిస్తున్నవాడు – అని అర్థం.
- భవిష్యత్ అనాధ – HIV/AIDS తో బాధపడుతూ, నేడో రేపో మరణించే స్థితిలో వున్న తల్లిదండ్రులు గలవాడు – అని అర్థం.

ఐదవ సమావేశం

**ఎయిడ్స్ బారిన పడిన పిల్లలు ఎలాంటి సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది ?**

**వాటి అనుబంధ సమస్యలు ఎలా వుంటాయి ?**

- ❖ పాఠశాలలలో చదువు కుంటుపడుతుంది.
- ❖ బాల కార్మికులుగా మారిపోవచ్చు
- ❖ అనేక విధాలుగా వివక్షతకు లోను కావచ్చు.
- ❖ వైద్యపరమైన అత్యవసర అవసరాలు అందకపోవచ్చు.
- ❖ ఏకాకితనం, వెలికాబడడం, సిగ్గు, బిడియం - ఇత్యాదివాటి కారణంగా ఎవరితోనూ కలవకపోవడం
- ❖ స్నేహితులకు దూరం కావచ్చు.
- ❖ చిన్నచిన్న కోరికలు కూడా తీర్చుకోలేక పోయే దుస్థితి.



# ఐదవ సమావేశం

- పోషకాహారం, కనీసం భోజనం దొరక్క శుష్కించిపోవడం, నీరసించి పోవడం, వివిధ రోగాలకు బలికావడం.



- సహజంగా వచ్చే సామాజిక హక్కులు పొందలేక పోవడం.
- సరదాలకు, ఆహ్లాదకర పరిస్థితులకు దూరంకావడం
- ఇతరుల ప్రేమాభిమానాలు లభించకపోవడం
- పదిమందిలోనూ ఎయిడ్స్ రోగి - అని ముద్రపడడం, హేళనకు గురి కావడం
- మానసికమైన కృంగుబాటు - తద్వారావచ్చే సమస్యలు
- అందరి పిల్లలతో కలిసి ఆటలాడుకోలేకపోవడం - ఒకవేళ ఆడుకుంటున్నా - ఎవరో వచ్చి, చులకనగా చూసి, దూరంగా పొమ్మనడం.
- అందరిచేతా నీచంగా చూడబడటం - దానికి రెండు కారణాలు - అక్రమలైంగిక సంబంధాలు కలిగివున్నందువల్లనే ఎయిడ్స్ వచ్చింది - అనేది ఒకటి - అక్రమ సంబంధాలవల్ల ఎయిడ్స్ సోకి తల్లిదండ్రులు మరణించిన అనాధగా మిగిలాడనేది - రెండోది.



కేన్సర్ వ్యాధిగల పిల్లలలో కన్నా, ఎయిడ్స్ వ్యాధి గల పిల్లల్లో ఆత్మహత్య చేసుకోవాలనే భావం ఎక్కువగా వుంటుంది. సమాజ పరమైన హేళన, నింద ఎక్కువగా వుంటుంది. దానికి కారణం - ఎయిడ్స్ వ్యాధిపట్ల సమాజంలో సరైన అవగాహన లేకపోవడం, శాస్త్రీయవిషయాలు పూర్తిగా తెలియక పోవడం - అన్నిటినీమించి అపోహలు ఎక్కువగా వుండడం. ఈ కారణాల తోరణాల వల్ల - సమాజంలో వున్న సాధారణ వ్యక్తులు, ఎక్కువగా చెడు ఊహించడం, బాలబాలికలను తీవ్రంగా విమర్శించడం జరుగుతోంది.

# ఐదవ సమావేశం

తాము చేయని నేరానికి అమాయకంగా బలిఅయిపోయే పిల్లలు – చుట్టూ వుండేవారి ఈటెల్లాంటి మాటలకు బాగామానసికంగా గాయపడతారు. ఎవరితోనూ ధైర్యంగా చెప్పుకోలేని భయం – మొహమాటం. ఈ కారణాలవల్ల – ఆ బాలబాలికలలో ఆందోళన, నిరుత్సాహం, సమాజంపైకసి, పెరుగుతుంది. అసక్తత వల్ల ఆత్మహత్య చేసుకోవాలనే కోరిక బలంగా కలుగుతుంది.

అందుచేతనే ఎయిడ్స్ బారిన పడిన పిల్లలకు మానసిక, సామాజిక పరమైన సహకారం అందించడం ఎంతైనా అవసరం.




HIV/AIDS వ్యాధి స్థాయి బేధంబట్టి, ఈ వ్యాధి గ్రస్తులైన పిల్లల ఆలోచనలలో తేడాలు వుంటాయా ? తమ అనారోగ్యాల గురించి, తమకు తామే ఆలోచించుకుంటారా ? తమ వలే బాధపడుతున్న ఇతర పిల్లలతో కలిసి ఆలోచిస్తారా ? లేక – ఆరోగ్యవంతులైన ఇతర పిల్లలతో గాని, పెద్దలతో గాని చర్చిస్తారా ? – నిజానికి ఇవన్నీ ప్రశ్నలే.

కార్యకర్త, తాను తరగతి లేక సమావేశం నిర్వహిస్తున్నప్పుడే ఈ విషయాలను గ్రహిస్తూవుండాలి. గమనిస్తూ వుండాలి.

అడిగితేనే స్పందిస్తున్నారా ? లేక తమంతతాముగా ముందుకువచ్చి అడుగుతున్నారా ? తమ అభిప్రాయాలు చెబుతున్నారా? – ఇత్యాదివన్నీ కార్యకర్త గ్రహిస్తూ వుండాలి.

సరదాగానూ, ఆలోచనా స్ఫోరకంగానూ వుండే కొన్ని ఆటల ద్వారా కూడా పిల్లల మనోభావాలను కార్యకర్తలు గ్రహించవచ్చు.

ఉదాహరణగా ఒక 'ఆట' గురించి తెలుసుకుందాం. దీనికి – "పాముపరుగు ఆట" – లేక– "కళ్లకు గంతల ఆట" – అని అందాం. పాల్గొనే పిల్లలందర్నీ ఒక వరుసలో నిలబెట్టాలి. ఆ తర్వాత, వాళ్లకళ్లకి గంతలు కట్టాలి. అలాగంతలు కడుతున్నప్పుడు – వారి ప్రతిస్పందన, హావభావాలు ఎలావున్నాయో గమనించాలి – సరదా పడుతున్నారా – భయపడుతున్నారా – హుషారుగా వున్నారా – వద్దు – అని అంటున్నారా – ఇలా వారి భావప్రకటనలు కార్యకర్త గమనించాలి.

# ఐదవ సమావేశం



ఆ తర్వాత – వాళ్ల వరుసలో, ముందుగా తాను నిలుచోవాలి. అంటే తను – ఇంజన్ అన్నమాట. రెడీనా – అని గట్టిగా అనాలి. వారంతా రెడీ – అని అంటారు. వెంటనే రైలు ఇంజన్‌లా కూత బెట్టి – చిన్న పరుగులాంటి నడకతో ముందుకు సాగాలి. "నాతో కలిసి పరిగెత్తండి" అని వారితో అంటూ, తానూ ముందుకు గబగబా సాగాలి. "వరుసగా ఒకరి వెనుక ఒకరు" వున్నారా – గబగబా అడుగులు వేస్తున్నారా – అని అంటూ, హుషారు కోసం – "చుక్ చుక్ చుక్ చుక్" అంటూ ముందుకు సాగాలి. అలా నడుస్తూ – వాళ్లతో – "ఇప్పుడు ఒక చిన్న బ్రిడ్జ్ వస్తోంది – అని, కొండగుహల్లోంచి రైలు దూసుకుపోతోంది అనీ, చుట్టూ చెట్లూ, పొలాలూ, నదులూ, చెరువులూ, కొండలూ – ఇలా అనేక విషయాలు చెబుతూ పరుగులు తీయాలి. మలుపులు తిరగాలి. మధ్యలో రైలుకూత కూస్తూండాలి.

ఐదవ సమావేశం

కార్యకర్త మాత్రమే చూస్తూ పరుగులు తీస్తూంటాడు. పిల్లలందరూ గంతలు కట్టుకోవడం వల్ల చూడలేరు. వాళ్లకి అంతా చీకటే. కార్యకర్త చెబుతున్న కొండకోనలు – పొలాలు, చెట్లు–ఇవన్నీ వారు ఊహల్లో చూస్తూంటారు. మధ్యలో రైలు కూతలు, అవిగో ఆకాశంలో పక్షులు, ఇవిగో మేకల మందలు, ఆవులు – గేదెలు అని, రైతులు నాగళ్లు పట్టి దున్నుతున్నారని చెబుతూ ముందుకు సాగి, కొద్ది దూరం వెళ్లాక – మలుపులు తిప్పి, తిరిగి బయలు దేరిన చోటికే వచ్చిచేరాలి.

"మనం వెళ్లవలసిన రైలు స్టేషన్ వచ్చింది.... ఆగండి. కళ్లకు గంతలు విప్పుకొండి" – అని కార్యకర్త సూచన ఇచ్చి – పిల్లలను గమనించాలి. వాళ్లంతా సరదాగా – "హమ్మయ్య" అని అనుకుంటున్నారా – "అయ్యో రైలాట అప్పుడే అయిపోయిందా" అని బాధపడుతున్నారా – అన్నది కార్యకర్త గమనించాలి.

పిల్లలను రకరకాల ప్రశ్నలు అడగాలి. వాళ్లు జవాబులు చెప్పే పద్ధతిని, అందులో వారి భావప్రకటనను కార్యకర్తగ్రహించాలి.

- ఏ మవుతుందో అని భయపడ్డారా ?
- మనం సరిగ్గానే వెళ్తున్నామా – అని సందేహపడ్డారా ?
- మన రైలు ఇంజను – అంటే మన నాయకుడు మనని సరిగ్గానూ, క్షేమంగానూ తీసుకువెళ్తున్నాడా లేక ఎక్కడేనా ఏక్సిడెంట్‌గాని చేసేస్తాడా ?
- వరుసలోనే వెళ్తున్నామా లేక పక్కకుగాని వచ్చేసామా ?
- మన వెనుక వున్న వాళ్లంతా కలిసే పరుగులు తీస్తున్నారా లేక ఎవరేనా తప్పిపోయారా ?
- మనం ఇలా కళ్లకు గంతలు కట్టుకుని పరుగులు తీస్తుంటే, ఎవరేనా మనమీదకు రాళ్లుగాని విసరరుకదా ?
- వంకర టింకరగా, అనేక మలుపులు తిరుగుతున్నాం కదా – ఎక్కడేనా కాలికి రాయో, కర్రోతగిలి క్రిందగాని పడిపోము కదా... దెబ్బలు తగలవుకదా !
- ఆట చాలా బాగుంది. ఎంతో సంతోషంగా వుంది.
- ఓ పక్క సంతోసం – ఓ పక్క భయం – రెండూ వుండడం వల్ల పూర్తిగా ఎంజాయ్ చెయ్యలేకపోయాం.
- రైల్లో పరుగులు తీశామేగాని, పంటపొలాన్ని, ఎగిరే పక్షుల్ని చెరువుల్నీ, వాగుల్నీ – ఇవేమీ చూడలేక పోయామే – అని గాని మనసులో అనుకున్నారా ?

ఐదవ సమావేశం

## ఈ ఆట నిర్వహణలో కార్యకర్త బాధ్యతలు

* తనలోని భావాలు బయటపడకుండా చూసుకోవాలి.
* పిల్లల నుంచి ఎక్కువగా వినే ప్రయత్నం చెయ్యాలి. తొందరపాటుతో తాను ఎక్కువగా మాట్లాడకూడదు.
* ఇంజన్ స్థానంలో తాను ముందుకు దూసుకు పోతున్నా, అప్పుడప్పుడు వెనక్కి చూస్తూ, వరుస చెదిరిపోకుండా వుండేందుకు, వారికి సూచనలు ఇస్తుండాలి.
* ఎవరైనా పిల్లలు - దొంగచాటుగా తాము కట్టుకున్న గంతలను తొలగించి, చూస్తున్నారేమో - గమనించాలి.
* పిల్లల మధ్య దూరం సరిగ్గా ఉండేటట్లు చూస్తూ, పిల్లలకి హుషారు కలిగించే మాటలే ఎక్కువగా చెప్తూ ఉండాలి.
* అవసరాన్ని బట్టి, నాయకుడిగా (-ఇంజన్‌గా-) తను తప్పుకుని, ఇంకొక బాలుడికిగాని, బాలికనుగాని - నాయకుడిగా ఎన్నిక చేసి, తాను - కాస్త దూరం నుంచి గమనిస్తూ, వింత శబ్దాలతో పిల్లలను హుషారు పరచవచ్చు.
* వార్తల అనుసంధానం (కమ్యూనికేషన్) కుంటు పడకుండా, పిల్లలలో అసంతృప్తి కలగకుండా, వారికి ఉత్సాహభరితంగా వుంచాలి.

ఆరవ సమావేశం

## విషయం : ఎయిడ్స్‌లో అనుకూల - ప్రతికూల విషయాలు

కార్యక్రమ నిర్వహణలో, కార్యకర్త ఈక్రింది మూడు విషయాలనూ గుర్తించాలి.

**Death** – మరణం

**Illness** – అనారోగ్యం

**Uncertainty** – అనిశ్చిత స్థితి

ఎయిడ్స్ బాధితులైన పిల్లల విషయంలో (-CAA-) పై మూడు అంశాలూ, దేనికదే స్వతంత్ర ప్రతిపత్తి కలిగినవి కావు. సునిశితంగా పరిశీలిస్తే – ఈ మూడు ఒక దానితో ఒకటి – "అంతర్ సంబంధం" కలిగినవిగా గ్రహించవచ్చు.

"జీవితం–మరణం–అనారోగ్యం–ఆరోగ్యం–" ఇవి ఒక దానితో ఒకటి అంతర్గత సంబంధం కలిగినవిగా మనం భావించవచ్చు. ఇది జీవితం అనే ఆకాశంలో వివిధ వర్ణాల కలయిక.

సమావేశానికి వచ్చిన HIV/AIDS వ్యాధి గల పిల్లలను, కదిపి చూస్తే – ఎన్నెన్నో అనుభవాలు, వాస్తవాలు, మనస్తాపాలు, కథనాలు వినిపిస్తాయి. అవి – ఆ బాలబాలికలకు లాభం చేకూర్చేవి, నష్టం కలిగించేవి, సంతోషాన్ని కలిగించేవి, బాధను మిగిల్చేవి – ఇలా ఎన్నో వైరుధ్య భావాలున్న విషయాలు వుంటాయి. వీటన్నిటినీ, కార్యకర్త సమగ్రంగా తెలుసుకునే ప్రయత్నం చెయ్యాలి.

పిల్లలు చెప్పే మాటలను బట్టి, కార్యకర్త అంచనాలు వేయకూడదు. పిల్లలు వారి పరిధిలో ఆలోచించి "మంచి–చెడు" అని భావిస్తూంటారు. అవి వారి అభిప్రాయాలు మాత్రమే ! నిజాలు గాకపోవచ్చు. అందుచేత, కార్యకర్త, పిల్లలు చెప్పేవి విని, సామరస్య భావనతో నిర్ణయాలు తీసుకోవాలి. పిల్లలను కార్యోన్ముఖుల్ని చేస్తూనే, వారిని నిరంతరం సంతోషంగా వుంచేటట్టు చూడాలి. పిల్లలు తాము సాధించిన విజయాల గురించి చెబుతున్నప్పుడు, ఎక్కువ ఆసక్తితో వింటున్నట్టు వుండాలి. వారిని అభినందించాలి. భుజం తట్టి హుషారు కలిగించాలి. అలాగే వారు బాధ కలిగిన విషయాలు చెబుతున్నప్పుడు వారిని అనునయించాలి. వారికి ధైర్యం చెప్పాలి. సరైన సలహాలు ఇస్తూ వారిని ఊరడించాలి.

## ఆరవ సమావేశం

ప్రాథమిక అవసరాలకు, స్థాయికి మించి కోరుకునే అవసరాలకు ఆవేశపూరితమైన ఆలోచనలతో ఆశించే అవసరాలకు గల తేడాలను కార్యకర్త గుర్తించి, పిల్లలకు వాళ్లకు బోధపడే పద్ధతిలో వివరించాలి.

HIV/AIDS విషయంలో పిల్లలైనా, పెద్దలైన – పర్యవసానం ఒక్కటే ఈ వ్యాధి పరిణామ క్రమం, చివరిదశ – వైద్య పరంగా అందరికీ తెలిసినవే ! ఈ వ్యాధి చికిత్సలో అపూర్వ విజయాలు సాధించడం అనేది ఒక్క రాత్రిలో వచ్చే పరిణామం కాదు.

మొట్టమొదటిగా, వారి తల్లిదండ్రుల వివరాలు తెలుసుకోవాలి. ఆ తర్వాత వారి జీవన సరళి, పరిసరాలు, పోషకాహారం, విద్య, ఆలోచనాపద్ధతులు, ఇత్యాది విషయాలు తెలుసుకోవాలి. అన్నిటికంటే ముఖ్యంగా ఆ కుటుంబపు ఆర్థిక పరిస్థితి తెలుసుకోవాలి.

ఆర్థిక పరమైన అభివృద్ధికి – **Micro Funds, Micro Credit** గ్రామీణ ఉద్యోగ పథకాలు మొదలైన ఆర్థిక వనరుల అభివృద్ధి ఆలోచనల వల్ల, హెచ్ఐవి/ఎయిడ్స్ గల కుటుంబాల, ఆర్థిక పరిస్థితిని, మానసిక స్థితి గతుల్ని కొంతవరకూ మెరుగు పరిచే ప్రయత్నాలు చేయవచ్చు.



మనస్తాపంతో వుండే సందర్భాలలో – పిల్లల మనోభావాలు, సంభాషణలు ఎలావుంటాయో పరిశీలించాలి. ఆ విషయాలను వేరేగా రాసుకోవాలి. వాటికి పరిష్కారాలు ఆలోచించాలి. పిల్లలలో మానసిక ఒత్తిడిని తగ్గించే ప్రయత్నాలు చెయ్యాలి. అయితే – కార్యకర్త తన మనోభావాలను, వాళ్లని తాను గమనిస్తున్నాడు – అనే విషయాలను, పిలలకు తెలియకుండా జాగ్రత్తపడాలి. కార్యకర్తలు చేపట్టే కార్యక్రమాలు చాలా సహజంగానూ, సమయస్ఫూర్తితో చేసేవిగానూ ఉండాలి.

ఆరవ సమావేశం

ఎయిడ్స్ బాధితులైన బాలబాలికలను గమనించడం, ఒక్కొక్కసారి అవసరం బట్టి వారిని ప్రశ్నించడం ద్వారా, కార్యకర్త చాలా విషయాలను అవగాహన చేసుకోగలగాలి. దీనికి సునిశిత దృష్టి వుండాలి.

- పిల్లల వయసు, అభివృద్ధికి అవకాశం వున్న అంశాలు
- పిల్లలలో గల శక్తి సామర్థ్యాలు, కళాకౌశలము, ఇతరులు చెప్పే విషయాలను అర్థం చేసుకునే ఓర్పు, నేర్పు
- ఏదేనా ఒక సమస్య వుంటే, దాని ప్రాధాన్యత తెలుసుకునే ప్రయత్నం
- పరిష్కార మార్గాల అన్వేషణ, ఆచరణ
- మధ్యలో తనను తాను – సరైన దిశలో వెళ్తున్నదీ లేనిదీ బేరీజు వేసుకోవడం
- తన గురించి ఇతరులకు వివరించే సమయంలో చూపించాల్సిన ఉత్సాహం
- లింగభేధం
- అంగ వైకల్యం
- మానసిక స్థితి
- పరిసరాలను గమనించే పద్ధతిలో చురుకుతనం
- కులం, మతం, నమ్మకాలు, ఆచార వ్యవహారాలు, అలవాట్లు

ఈ తరహా కార్యక్రమాలలో పిల్లలకే ప్రాధాన్యత ఇవ్వాలి. వాళ్ళని ఆలోచించనివ్వాలి, మాట్లాడ నివ్వాలి. వాళ్ళని పెద్దలు విస్మరిస్తున్నారేమో – అనే భావం పిల్లలలో కలగకుండా చూడాలి. రొటీన్‌గా జరిపే కార్యక్రమాలకు భిన్నంగానూ, విజ్ఞాన దాయకంగానూ కార్యక్రమాలను వారి నేతృత్వంలోనే కార్యకర్తలు నిర్వహించాలి. అప్పుడే పిల్లలు పూర్తి ఆత్మవిశ్వాసంతో, కార్యనిర్వాహణకు ముందుకు వస్తారు. అలాంటప్పుడే ఎక్కువ శాతం విజయావకాశాలు వుంటాయి.

పిల్లలలో గల సృజనాత్మకత, ఉత్సాహం – తదితర విషయాలను కార్యకర్తలు – పిల్లలను అడగకుండా, వారిని గమనిస్తూ, గ్రహించాలి. ఇది చాలా ముఖ్యం.

ఆరవ సమావేశం

# జీవన వృక్షం

కార్యకర్త – బోర్డుపై గాని, కాగితంపై గాని, నేలపై గాని ఒక పెద్ద చెట్టు బొమ్మను గీయాలి. చెట్టు – మనిషి జీవితానికి ఒక దర్పణం లాంటిది.

Roots – మూలం – మన పూర్వీకులు ఎవరు ? మనం ఎక్కడి నుంచి వచ్చాం ?

Trunks – మొదలు – మన జీవితంలో ముఖ్య దశలు – ముఖ్య ఘట్టాలు, జయపజయాలు, మన జీవన నిర్మాణానికి జరిగిన కృషి – మొదలైనవి.

Branches – కొమ్మలు – మన జీవన ప్రయాణం ఎన్నెన్ని దిశలుగా సాగింది..... ఎన్నెన్ని దశలుగా అనుభవాలను పొందింది...... మన కుటుంబాలు – వంశ విస్తరణ.

Leaves – ఆకులు – మన జీవన ప్రయాణంలో ముఖ్య వ్యక్తులు – బంధువులు – స్నేహితులు – శ్రేయోభిలాషులు – మన అభివృద్ధికి – పతనానికి కారకులైన వారు – ఇలాంటి వివరాలు.



Fruits – ఫలాలు – మన జీవనయానంలో మనం పొందిన ఉత్తమ ఫలాలు, ఉత్త ఫలాలు, పుచ్చి పోయిన ఫలాలు. అందరికీ నచ్చిన ఫలాలు.

Bugs – విషకీటకాలు అంటే బాధలు

ఆరవ
స
మా
వే
శ
ం

(రక్తం పీల్చే నల్లులు) ముందుకు వెళ్ళనీయకుండా నిరోధాలు - విషాదాలు - బాధలు - ఇబ్బందులు - ఆటంకాలు -అవరోధాలు -అనుభవాల ద్వారా మనం నేర్చుకున్న పాఠాలు-వాటిని అమలు పరిచి-పరిస్థితులను అధిగమించిన తీరు.

ఈ విశ్లేషణలతో - ఒక పెద్ద వృక్షాన్ని - మన జీవన చిహ్నంగా తీసుకుని, పరిశీలిస్తే - పరిశోధిస్తే -

- చనిపోయిన, మనస్మృతి పథంలోంచి వైదొలగిపోయిన మన కుటుంబ సభ్యుల వివరాలు - మనకు గుర్తుకు వస్తాయి.
- ఆనాటి వ్యక్తులలో ఇంకా జీవించివున్న వారిని వెళ్లికలుసుకోవచ్చు - వారి నుంచి, ఆనాటి వివరాలు, అనుభవాలు తెలుసు కోవచ్చు. గొప్ప మానసికానందాన్ని పొందవచ్చు.
- పాత వారిని పలుకరించే దిశలో - కొత్త వారితో పరిచయాలు కలుగవచ్చు - వారి అనుభవాలు జ్ఞాపకాలు మనం తెలుసుకోవచ్చు.
- ఇలా మన జీవితానికి గతంలోనూ, వర్తమానంలోనూ సంబంధించిన వారి స్నేహం ద్వారా, వారికి అవసరం అయినప్పుడు మనం సహాయం చేయవచ్చు - అలాగే వారి నుంచి సహాయ సహకారాలు పొందవచ్చు.

ఈ రకంగా మరింత ఎక్కువమంది బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులని - మనం పొందే అవకాశం వుంటుంది. ఈ జీవితం అనే మహావృక్షాన్ని ఎప్పుడూ ఆరోగ్యవంతంగా వుంచుకుంటూ కొత్త చిగుర్లు వేసే విధంగా చూసుకోవచ్చు.

రోగగ్రస్తులైన బాలబాలికలతో, సదా మెలిగే కార్యకర్తలు ఈ విషయాలను అధ్యయనం చేస్తే మంచిది.

ఆరవ సమావేశం

# మరో ముఖ్య విషయం

బాల బాలికల జీవితాల్లో అనేకమైన బాధాకర సంఘటనలు జరిగివుండచ్చు – జరుగుతూనూ వుండవచ్చు. అవి చెప్పుకునేందుకుగాని తమ బాధలను పంచుకునేందుకు గాని వారికి అవకాశం వుండకపోవచ్చు. అలాంటి పిల్లల ప్రవర్తనలను కార్యకర్తలు చాలా జాగ్రత్తగా గమనిస్తూ వుండాలి. కొన్ని అడిగి తెలుసుకునేవి అయితే, కొన్ని కేవలం నిశ్శబ్దంగా గమనించాల్సినవి వుంటాయి.

* కోపం, తిరుగుబాటుతనం
* ఈ పని నేను చేయను – అని మొండితనం
* ఆకలి వేయక పోవడం – నిద్రరాక పోవడం
* భయం భయంగా అందరివైపూ చూస్తుండడం
* మాటల్లోనూ, చేతల్లోనూ చురుకుతనం లేకపోవడం
* చిన్నపనికే బాగా అలసిపోతూవుండడం
* తలనొప్పి, కడుపునొప్పి, కీళ్ల నొప్పులు – వంటి వాటితో బాధపడడం
* ప్రతి దానిపైనా అనాసక్తత

ఇలా వివిధ భావ వ్యక్తీకరణలు పిల్లలలో వుండవచ్చు. వీటికి కార్యకర్త, శ్రద్ధగా గమనిస్తూ వుండాలి. అవసరం అయితే, పిల్లల పేరు – వారి భావవ్యక్తీకరణ అని వేరేగా రాసుకుంటే మరీ మంచిది. ఇలా రాసుకుంటే – కాల క్రమేణా వారిలో కలిగే మార్పులను, కార్యకర్త సులువుగ గ్రహించగలుగుతాడు. ఎంత శాతం మార్పు వచ్చింది అనేది కూడా తెలుస్తుంది.

ఆరవ సమావేశం

HIV/AIDS తీవ్రతల బట్టి – బాల బాలికల కదలికల్లో, ప్రవర్తనల్లో కొన్ని మార్పులు గ్రహించవచ్చు.

అతితక్కువగా మాట్లాడడం, తుంచేసినట్టు జవాబులు చెప్పడం, తడబడుతూ మాట్లాడడం, చాలా విషయాలను రహస్యంగా వుంచేందుకు ప్రయత్నించడం, మూఢ నమ్మకాలు, దేవుడిపై భక్తి – వీటన్నిటితో బాటు, కొన్ని సందర్భాలలో 'విచక్షణారాహిత్యం'గా కూడా ప్రవర్తించవచ్చు.

స్వలింగ సంపర్క, స్త్రీ పురుషుల లైంగిక కార్యక్రమాలు, అందులో సక్రమ – అక్రమ – తేడాలు – ఇత్యాది విషయాలు ఎవరైనా చెబుతుంటే, వినకుండా అక్కడి నుండి కొంతమంది పిల్లలు వెళిపోతారు. టీ.వీ.లలో అలాంటి ప్రకటనలు వస్తే, టి.వి.ని ఆపుచేస్తారు.

అందుచేత ఎయిడ్స్ బాధిత బాలబాలికలకు – ఎయిడ్స్ విషయమేకాదు, ఏ విషయాలు చెప్పినా వాటికి – సూటిగా – కాకుండా, వేరే విధంగా చెప్పాలి. హాస్యరస ప్రధానంగా, నాటకీయంగా, ఉత్కంఠరేపే విధంగా చెప్పాలి. శబ్దపరంగ గాని, విచిత్ర వేషధారణలో గాని, మిమిక్రీ ద్వారాగాని, పాటలు – సంగీత వాద్యాల రూపంలోగాని, వారికి చెప్పాలి. మన ధోరణిలో మనం చెబితే చెప్పుకోదగ్గ ప్రయోజనం వుండదు. వారు వింటున్నట్టు – చూస్తున్నట్టు నటిస్తారు తప్ప – నిజంగా వినరు.

అందుచేత ఈ తరహా కార్యక్రమాలను, కార్యకర్త చాలా జాగ్రత్తగా నిర్వహించాలి.

ఏడవ సమావేశం

# విషయం : శక్తి సామర్థ్యాలు - నైపుణ్యం.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) – జీవితంలో శక్తి సామర్థ్యాలు, నైపుణ్యం – అనే విషయాలకు సంబంధించి కొన్ని ప్రామాణికాలు ఇచ్చింది.

- విషయ నిర్ణయాలలో ప్రతిభ
- ప్రచార మాధ్యమంలో సమర్థత
- ముఖ్య విషయాల ఆలోచనల్లో చురుకుతనం
- సృజనాత్మకత
- ఒత్తిడి కలిగించే పరిస్థితుల్లో నిబ్బరంగా వుండడం
- రకరకాల వైరుధ్య, వైవిధ్య విషయాలు ధైర్యంగా ఎదుర్కోవడం
- స్వయం వికాసం – స్వీయ అవగాహన
- అంతర్గతంగా నిక్షిప్తంగా వుండే శక్తి సామర్థ్యాలను, అవసర సమయాలలో ఉపయోగించుకునే నేర్పు.

ఇలా ఎన్నెన్నో వుంటాయి. పైన చెప్పిన ప్రతిభ – సమర్థత అందరిలోనూ వుండాలి. వుంటే – అది గొప్ప కాదు. ఏదో ఘన విజయం సాధించి నట్టుకాదు. అవి సహజంగా వుండవలసినవి. అలాలేకపోతే – ఏదో ఒక లోపం ఆ వ్యక్తికి వుంది అని అర్థం. అందుచేత అంతర్గతంగానూ, బాహాటంగానూ వుండవలసిన సహజశక్తి సామర్థ్యాలను – మనిషి వెలుపలికి తెచ్చుకోవాలి. అందుకోసం కృషి చేయాలి. తెలిసిన వారికి, సంబంధిత విద్యావేత్తలను సంప్రదించాలి.

ఏడవ సమావేశం

ముఖ్యంగా బాలబాలికలకు ఆ వయస్సులోనైన చెప్పిన అంశాలపట్ల ఆసక్తి కలిగించాలి. వారిలో నిక్షిప్తంగా వున్న సమర్ధతను, నిపుణతను వెలుగులోకి తేవాలి. అంతేగాక ఈ క్రింది విషయాలను కూడా, కార్యకర్తలు పరిగణనలోకి తీసుకోవాలి.

- శారీరక, సామాజిక, ఉత్సాహపూరిత, పరస్పర సంబంధిత విషయాలు కూడా బాలబాలికల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయి.
- పరస్పర అవగాహన గల విషయాల వల్లనే, బాలబాలికలలో అభివృద్ధి సాధ్యం. వారిలో – శక్తి, అంకితభావం, వివేకం మొదలైనవి మరింత అభివృద్ధికి దోహదపడతాయి.
- ఈ అభివృద్ధి అనేది – అన్ని ప్రాంతాలలోనూ, అన్ని వయసుల వారిలోనూ ఒక్కలాగే వుండదు. ఒక్కొక్క చోట ఒక్కొక్క రకమైన అభివృద్ధి జరుగుతూ వుంటుంది. అసలు అభివృద్ధి అనేది జరుగుతున్నదా లేదా – అని గమనించాలి. అంతేగాని అభివృద్ధి శాతాన్ని గణనలోకి తీసుకోకూడదు.
- అభివృద్ధి అనేది కొందరిలో త్వరత్వరగా రావచ్చు. కొందరిలో చాలా నింపాదిగా రావచ్చు. చేబట్టిన కార్యక్రమం బట్టి కూడా పనిచేసే లేక అభివృద్ధి సాధించే – కాల నిర్ణయం ఆధారపడివుంటుంది. ఈ అభివృద్ధి అనేది – బాలబాలికల చదువులో కావచ్చు. ఆరోగ్య విషయంలో కావచ్చు. ఇలా ఏదో అంశం అయినా కావచ్చు.
- అభివృద్ధి అనేది – ఊహించగలిగే దిశగా వుండవచ్చు. ఒక్కొక్కసారి ఆ అభివృద్ధి ఊహించలేని దిశగా కూడా వుండవచ్చు. అభివృద్ధి అనే దానికి అనేక కోణాలు వుంటాయి. అవి కార్యకర్త నిశితంగా గమనిస్తూ వుండాలి.
- అభివృద్ధికి కారణం – అత్యున్నత విద్య, సాంకేతిక ప్రమాణాలు, ప్లానింగ్, ఆర్థిక వనరులు, యాజమాన్యపు నిర్విరామకృషి – ఇలా ఏదేనాకావచ్చు. అందుచేత – కార్యకర్త – వీటన్నిట్టినీ పరిశీలిస్తేనే గాని – విజయాలకు గాని, అపజయాలకు గాని – మూల కారణాలు తెలియవు.
- బాల బాలికలలో గ్రాహ్య శక్తి, అభిలాష, దిశానిర్ధేశం, పట్టుదలతోముందుకు సాగడం – వంటివి వుండాలి. నిజానికి, బాలబాలికలలో ఆ దృక్పధాన్ని – తల్లిదండ్రులు, పెద్దలు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు కలిగించాలి. ఈ పద్ధతి – ఆరోగ్యవంతులైనా, అనారోగ్యవంతులైనా పిల్లలందరికీ వర్తిస్తుంది. ఈ విషయాలను, ముఖ్యంగా స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు గ్రహించాలి.
- కౌమార దశ – దీనినే – ఇంగ్లీషులో టీన్ ఏజ్ (13–19) వయసు అని అంటారు. వారిలో వైవిధ్య భావ పరంపరవున్నా, కొంతసిగ్గు – బిడియము వున్నా, ఎక్కువ శాతం – “మాకు తిరుగు లేదు. మేము ఏదైనా సాధించగలం” అనే భావం ఎక్కువగా వుంటుంది.

ఏడవ సమావేశం

- క్రీడా సంబంధమైన అనుభవాల వల్ల (పరుగుపందెం, క్రికెట్, టెన్నిస్, ఇలా) బాలబాలికలలో అద్భుతమైన ఆత్మవిశ్వాసం, పట్టుదల, ఏ పరిస్థితులనైన అనుకూలంగా మారిపోవడం – వంటి లక్షణాలు అలవడుతాయి. అలవాటూ అవుతాయి. వారి అనుభవాల నుంచి వారు తమకుతాముగా పాఠాలు నేర్చుకుంటారు. అయితే – పెద్దలు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు బాలబాలికలకు ఉత్సాహపరచడం, ప్రోత్సహించడం వంటివి చేయాలి.
- ఆధునిక వైద్య, విద్య, సాంకేతిక రంగాలలో నేడు మనం ఘన విజయాలు సాధిస్తున్నాం. ఈ భూప్రపంచం అంతా మన అరచేతిలోనే ఇమిడిపోయింది. నేడు క్షణాలలో – వేలమైళ్ల దూరంలోవుండేవారితో మాట్లాడగలుగుతున్నాం. చూడగలుగుతున్నాం.... వారిని చేరుకోగలుగుతున్నాం కూడా. ఇలాంటి తరుణంలో "అసాధ్యం" అనే పదం వుండకూడదు – అంటూ నిరాశా నిస్పృహలలో వుండే బాలబాలికలకు – ముఖ్యంగా ఎయిడ్స్ బాధిత బాలబాలికలకు ధైర్యం చెప్పవచ్చు. చైతన్యవంతుల్ని చేయవచ్చు.
- బాలబాలికలు నేటి సాంకేతిక విప్లవాలను, అద్భుత విజయాలను తెలుసుకోవడమే కాదు... తమ తోటి పిల్లలకు కూడా ఈ విషయాలను చెప్పవచ్చు. అలా చెప్పమని ప్రోత్సాహించాల్సిన బాధ్యత, మన కార్యకర్తలకు వుంది. పెరుగుతున్న పోటీతత్వం, అందువల్ల రాశి, వాసి, కూడా పెరుగుతాయి. అన్ని వర్గాల ప్రజలకూ, అన్ని సౌకర్యాలూ అందుబాటులోకి వస్తాయి – అనేవిషయాలను కూడా పిల్లలకు తెలియజెయ్యాలి.
- బహుముఖ అభివృద్ధి సాధిస్తున్న నేటి తరుణంలో – బాలబాలికలు తమకు తామే ఎదగవచ్చుని, ఎన్నో విజయాలను కైవశం చేసుకోవచ్చుని, ఆపద సమయాలలో ఆత్మరక్షణ కోసం – కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ కూడా వారు నేర్చుకుంటే మంచిదని కార్యకర్తలు తెలియజేయాలి.
- ఈ తరహా శిక్షణా తరగతులుగాని, సమావేశాలుగాని నిర్వహిస్తున్నప్పుడు – "ఇందులో పాలు పంచుకుంటున్న వారు కేవలం బాలబాలికలని, అందులోనూ ఎయిడ్స్ బాధితులని – కార్యకర్తలు భావించకూడదు. వీరంతా భావిభారత పౌరులని, రేపటి రాజ్యం వారిదేనని, అది ఆరోగ్యంగాను, అభివృద్ధిగానూ, వుండాలంటే, వీరందరినీ ఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనదే – అని కార్యకర్తలు భావించాలి.
- ఉద్దేశ పూర్వక ప్రణాళికా బద్ధమైన కార్యకలాపాల నిర్వహణ కోసం, నేటి తరం కృషి చేస్తున్నది. వీరి ఉద్దేశం కేవలం 'వ్యక్తి' అభివృద్ధి కాదు. సామూహిక అభివృద్ధి. సామాజిక అభివృద్ధి. ఆ అభివృద్ధి కూడా, ఏదో ఒక కోణం నుంచి గాక అన్ని కోణాల నుంచీ – సమగ్రాభివృద్ధి – ఈతరం లక్ష్యం.

# ఏడవ సమావేశం

- కాల వ్యవధి, సమయపాలన, అందరి సహకారంతో, అందరమూ విజయం సాధించాలనే సద్భావన – లక్ష్యంగా వుంటే, విజయాలను సులభంగానే కైవశం చేసుకోవచ్చు. ఇతరుల అనుభవాలనుంచి, పెద్దల సలహాల నుంచి, విజ్ఞుల రచనల నుండి – నేటితరం ఎంతో నేర్చుకోవచ్చు. ఆకాశమే హద్దుగా విజయం సాధించవచ్చు.
- కార్యక్రమ నిర్వహణ చేసే కార్యకర్తలకు, ఆ సమావేశాలలో పాల్గొనే బాలబాలికలకు – కొంతలో కొంతైనా ఆత్మ విశ్వాసం, కృషి, పట్టుదల, నిరంతర కార్యసాధన వంటి విషయాలను తెలియజేయడమే ఈ రచన ఉద్దేశం. అంతేకానీ – ఈ రచన ఒక సమగ్ర వేదికగా పనికి వస్తుందని – మా ఉద్వేశం కాదు. ఈ కార్యక్రమాలకు హాజరైన వారు, ఈ రచనను చదివిన వారు, తమ జీవిత నిర్మాణానికి – ఈ రచన కొంతవరకూ ఉపయోగపడుతుందని, పడగలదని భావిస్తే చాలు. తమలో వుండే లోపాలను గ్రహించగలిగి, తమని తాము ఋజు మార్గంలో నడిపించుకోగలిగితే చాలు.
- ఏదైనా ఒక కార్యక్రమం నిర్వహిస్తే – ఆ నిర్వహణా ఫలితాలు ఒక్క సారిగా వెలుగులోకి వస్తాయని భావించరాదు. అభివృద్ధి అనేది – కృషి ఫలితం. 'మంత్రం–మాయ' కాదు. నిరంతర, నిర్విరామ కృషి ద్వారానే శాశ్వతమైన ఫలితాలు వస్తాయి.
- ఈ తరహా సమావేశాల వల్ల – పాల్గొనే వారిలో ఆత్మ విశ్వాసం పెరగడం, కొన్ని మార్గాలు సుగమం కావడం, విషమ పరిస్థితులను ఎదుర్కొనే గుండె ధైర్యం పెరగడం వంటివి జరుగుతాయి. సమస్యలు మనవి అయినప్పుడు, పరిష్కార మార్గాలు కూడా మనమే అన్వేషించాలి. దానికి – ఈ తరహా సమావేశాలు, కార్యకర్తలు – ఇత్యాదివి ఎంతగానో దోహదం చేస్తాయి. మార్గాలను సుగమం చేస్తాయి.

కార్యక్రమ నిర్వహణలో, కార్యకర్తలకు అనేక సార్లు – అనుకూల పరిస్థితులతో బాటు, ప్రతికూల పరిస్థితులు కూడా ఎదురు అవుతూంటాయి : ఇవి సహజమైన ఇబ్బందులే. ఇలాంటి తరుణంలోనే కార్యకర్తలు, సహనం ప్రదర్శించాలి. వివేకంతో ప్రవర్తించి, పరిస్థితులు విషమించకుండా, సానుకూలంగా మలుచుకోవాలి. గత అనుభవాలను గుర్తుచేసుకుని నేటి పరిస్థితులకు అనుకూలంగా వాటిని ఉపయోగించుకోవాలి. అవసరాన్ని బట్టి – కఠిన నిర్ణయాలు కూడా తీసుకునేందుకు వెనుకాడకూడదు.

బాలబాలికల ఆలోచనలను, సమస్యలను, ఆవేదనలను అవరోధాలను, వీటిని బహిర్గతం చేయలేని వారి బలహీనతలను పరిగణనలోకి తీసుకుని, పిల్లలకు అనుకూలంగా, వారికి బోధపడే రీతిలోనే, వారితో సంప్రదిస్తూనే – పరిష్కార దిశగా – కార్యకర్తలు ముందడుగు వేయాలి.

పిల్లల అభిమతానికీ, మనసుకూ దగ్గరగా మనం వెళ్ళాలీ అంటే, వాళ్ళ స్థాయికి "దిగి" ఆలోచించడం కాదు .... మన పిల్లల స్థాయికి మనం "ఎదిగి" ఆలోచించాలి. అప్పుడు పరిష్కార మార్గలు మనకు బోలెడన్ని తడతాయి.

ఎనిమిదవ

స

మా

వే

శ

ం

## విషయం : ఎయిడ్స్ బాధితులైన పిల్లలకు మానసిక – సామాజిక సహకారం అందించుట – అనే విషయ వివరణ.

- ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తూ – ఆరోగ్యపరంగానూ, సామాజిక పరంగానూ ఎన్నో బాధలు పడుతున్న వారు నేడు ఎక్కువగానే వున్నారు. వీరిని PLHA అని అంటారు. అంటే People Living with HIV / AIDS - అని అర్థం. ఈ బాధితులలో – ముఖ్యంగా స్త్రీలకు, పిల్లలకు ఎక్కువ రక్షణ, సహకారం అందివ్వాలి. వాళ్ళకి నివాసయోగ్యత గల ఇల్లు ఇవ్వాలి. వీటిని సమకూర్చవలసిన బాధ్యత – స్వచ్ఛంద సంస్థలపైనా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పైనా వుంది.

- ప్రస్తుతం వున్న రక్షణ (Care), సహకారం (Support) అందిస్తున్న సంస్థలతో CAA లను అనుసంధానం చెయ్యాలి. ఒకరి గురించి ఒకరికి తెలిసే విధంగా, తెలిపే విధంగా – పారదర్శక పద్ధతిలో పథకరచన చెయ్యాలి.

- స్వచ్ఛంద సేవా సంస్థలను, గ్రామ స్థాయి సేవా సంస్థలతో విలీనం చేసి, రక్షణ మరియు సహకారం అందించే గ్రూపులతో కలిపి, వాటిని బలోపేతం చేయాలి.

- ఇలా విలీనం కాబడి – ఒక సేవా సంస్థతో మరో సేవా సంస్థ కలిసి సంయుక్తంగా – CAA లకి సహాయ సహకారాలు అందిస్తాయని విస్తృత ప్రచారం చేయాలి.

- అభివృద్ధి లక్ష్యంగా శిక్షణ ఇవ్వాలి.

- ఎయిడ్స్ బాధితులైన బాలబాలికల అవసరాలు గుర్తెరిగి, అవి నెరవేర్చే దిశగా కార్యక్రమాలు రూపొందించాలి.

- దీర్ఘకాలిక, స్వల్పకాలిక, అతి స్వల్ప కాలిక కార్యక్రమాలను, గమ్య నిర్దేశితంగా రూపొందించాలి.

- HIV/AIDS గల పిల్లలో కనిపించే వైవిధ్య భరిత మనస్తత్వాలను గ్రహిస్తూ, ప్రణాళికలు తయారు చేసుకోవాలి.

పై విషయాలను – కార్యకర్తలు క్షుణంగా అవగాహన చేసుకుని, క్రమశిక్షణతో వాటని అమలు పరచాలి. CAA బాలబాలికలలో ధైర్య స్థైర్యలను పెంచాలి. విజ్ఞాన వికాసాలు పెంపొందించాలి.

ఎనిమిదవ సమావేశం

| METHOD – విధానం | DESCRIPTION – వివరణ | APPLICATION - ADVANTAGES<br>అన్వయం – ప్రయోజనాలు |
|---|---|---|
| Brain Storming | అర్ధ చంద్రాకారంలో బాలబాలికలు కూర్చొని, చర్చించుకోవాలి. ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటూ, చర్చించుకోవడం వల్ల కొత్త ఆలోచనలు వస్తాయి.<br>చర్చ అర్ధవంతం అవుతుంది.<br>పరిష్కార మార్గాలు కూడా అన్వేషించవచ్చు. | – సమస్యల పరిష్కార ప్రజ్ఞ<br>– విషయ నిర్ణయం<br>– సృజనాత్మకమైన ఆలోచనలు కలుగుతాయి.<br>– HIV/AIDS మరియు సంబంధిత సమస్యల పరిష్కారాలకు కొత్త కవాటాలు తెరుచుకుంటాయి.<br>– సృజనాత్మకంగా, సామూహికంగా నిర్మాణాత్మక సామర్థ్యం పెంపు.<br>– అపరిపక్వ ఆలోచనల నుంచి బయటపడగలిగే నేర్పు కలుగుట.<br>– వినే అలవాటు అభివృద్ధి అగుట. |
| Evaluation | ఆలోచనల ద్వారా, ఉపన్యాసాలు వినడం ద్వారా, సమస్యల పట్ల భయం పోతుంది. స్వశక్తిపై నమ్మకం పెరిగిపోతుంది.<br><br>వ్యక్తిగత నమ్మకాలు, దృక్పథాలు, ఆలోచనలు, ఇష్టాలు, అయిష్టాలు ఇత్యాదివి విస్మరిస్తూ, సమిష్టి అభివృద్ధి, ఆరోగ్యకర, శాస్త్ర సమ్మతమైన ఆలోచనలు కలుగుతాయి. | సార్వజనీన ఆలోచనా స్థాయి పెరుగుతుంది.<br>శక్తి సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయి. తద్వారా వ్యక్తి గత అభివృద్ధికి ఆత్మవిశ్వాసానికీ అవకాశం కలుగుతుంది.<br>ఉమ్మడి ఆలోచనల వల్ల ప్రయోజనాలు తెలుస్తాయి.<br>ప్రశాంతమైన మనస్సుతో, అభివృద్ధి మార్గం వైపు నడిచే అవకాశం కలుగుతుంది. మొండి వాదనలు తగ్గుతాయి.<br>విద్యార్థులలో చురుకుతనం పెరుగుతుంది. విజ్ఞానపరమైన పరిశోధన వేపు ఆలోచనలు మళ్ళుతాయి. |

ఎనిమిదవ సమావేశం

| METHOD – విధానం | DESCRIPTION – వివరణ | APPLICATION - ADVANTAGES<br>అన్వయం – ప్రయోజనాలు |
|---|---|---|
| చర్చలు విశ్లేషణ నమోదు చేసు కొనుట | ఇందులో పాల్గొనేవారు బాహాటంగా, తమ మనోభావాలను చెబుతారు. అలాగే వినడం కూడా అలవాటు చేసుకుంటారు. తాము విన్న విషయాలను, అన్న విషయాలను, ఒక క్రమ పద్ధతిలో వేరేగా నమోదు చేసుకుంటారు. | – అభిప్రాయ సేకరణకు అవకాశం కలుగుతుంది.<br>– అభిప్రాయ వ్యక్తీకరణ, ఇతరుల వల్ల ప్రభావితం కావడం, స్వశక్తిపై నమ్మకం – పెరుగుతాయి.<br>– తమ పనితో బాటు, ఇతరుల విధి నిర్వహణలో మెలకువలు అర్థం అవుతాయి.<br>– ఇతరులకు సహకారం అందించే సంస్కారం పెరుగుతుంది.<br>– విమర్శనదృక్పథం, తనకు తాను ఎదగడం, తనలోని లోపాలను గ్రహించగలగడం జరుగుతుంది.<br>– ఎక్కువ మంది పాల్గొనే అవకాశం కలుగుతుంది.<br>– రకరకాల వ్యక్తిత్వాలు అర్థం అవుతాయి. HIV/AIDS వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలు తెలియడం – వాటిని అధిగమించే ప్రయత్నం చెయ్యడం జరుగుతుంది.<br>– ఇతరులు చేసే అవమానం వంటి బాధలను అధికమించగలుగుతారు. |
| రంగస్థల పద్ధతులు | నిజ జీవిత పరిస్థితులు అర్థం అవుతాయి. మనోగత భావాలను పాత్రల ద్వారా, నటన ద్వారా రస ప్రధానంగా, బహిరంగపరచే అవకాశం వుంటుంది. మనిషి మానసికంగా, అనేక పాత్రల ద్వారా ఎదిగే అవకాశం కలుగుతుంది. | మనసులోని మాలిన్యాలు శుద్ధి అవుతాయి.<br>నిర్ణయాత్మకత, సమస్యల పరిష్కారంలో సమతుల్యత, ధైర్యం, చురుకుతనం, ఆత్మవిశ్వాసం వంటివి అభివృద్ధి అవుతాయి.<br>అంతేగాక – ఇతరుల పట్ల సానుభూతి దృక్పథం, పాజిటివ్‌గా ఆలోచించడం వంటివి అలవడతాయి. |

# ఎనిమిదవ సమావేశం

| METHOD – విధానం | DESCRIPTION – వివరణ | APPLICATION - ADVANTAGES<br>అన్వయం – ప్రయోజనాలు |
|---|---|---|
| కథా రూపం లోనూ ఉపన్యాస ధోరణిలోనూ వివరించడం | సాధారణంగా కొన్ని కథలు నిజజీవితానికి చేరువగా ఉంటాయి. వర్తమానాన్ని ప్రతిఫలిస్తాయి. అందరికీ అమోదయోగ్యంగా ఆహ్లాదకరంగా వుంటాయి. స్వీయ అనుభవాలు కూడా కథలుగా చెప్పవచ్చు. కాసింత వ్యంగ్యం, హాస్యం జోడించవచ్చు. ఉత్కంఠ భరితంగా చెబితే, ఎక్కువ మందిని ఆకర్షించవచ్చు. | భావ ప్రకటనా సామర్థ్యం సృజనాత్మకత, స్వయం ప్రకాశకత, భావోద్వేగాల వ్యక్తీకరణ (Empathy). సామూహిక చర్చలకు, ఒకరి అభిప్రాయాలు వేరొకరు గ్రహించడానికీ అవకాశం వుంటుంది. |
| ఒకే రంగుతో గాని, అనేక రంగులతో గాని వేసివున్న చిత్రాలు –<br><br>రకరకాల రబ్బరు – మట్టి – ఊలు బొమ్మలు<br><br>– కీ (Key) చేస్తే మాట్లాడే బొమ్మలు – నడిచే బొమ్మలు – ఇలా – బొమ్మల ద్వారా భావ వ్యక్తీకరణ | ఇది అందరినీ ఆకర్షించే విధానం. ముఖ్యంగా పిల్లలను మరింతగా బొమ్మలు ఆకర్షిస్తాయి.<br>ఈ బొమ్మలను చూపిస్తూ, వాటిలా అరుస్తూ, వాటిలా నడుస్తూ, గంతు లేస్తూ – రకరకాల హావభావాలతో – అనేక – విషయాలు బోధించవచ్చు. | బొమ్మల చిలిపి అల్లరి, కూతలు ఇవి – అందర్నీ ఆకర్షిస్తాయి.<br>తామే బొమ్మలుగా మారి వాటి చిలిపి చేష్టలకు తమకు అన్వయించుకుని – గంతు వేస్తూ పెద్దలూ, పిల్లలూ అందరూ హాయిగా ఆడుకోవచ్చు.<br>బొమ్మలను తయారు చేసే విధానాలను కూడా ఈ ప్రక్రియ ద్వారా నేర్చుకోవచ్చు. |

సూచన

ఎయిడ్స్ బాధిత బాలబాలికలకు (CAA) – శిక్షణా తరగతులు, సమావేశాలు, ఆటపాటల పోటీలు – ఇత్యాదివి నిర్వహించే ప్రదేశం, పరిసరాలు ఆ బాలబాలికలకు అనుకూలంగానూ, ఆకర్షణీయంగానూ వుండాలి.

h శ్రోతలు, ప్రేక్షకులు, బాలబాలికలు, ముఖ్యంగా ఎయిడ్స్ బాధిత బాలబాలికలు మరియు కార్యకర్తలకు – ఈ కార్యక్రమ వివరాలు వివరించాలి. ముందుగా వారి స్పందన తెలుసుకోవాలి.

h కార్యక్రమ నిర్వహణా సమయాలలో – బాలబాలికల శ్రద్ధ, అంకిత భావం, ఇష్టం, చురుకుతనం, ప్రశ్నలు అడిగే మనస్తత్వం – ఇత్యాది వాటిని కార్యకర్తలు, నిర్వాహకులు గుర్తించాలి.

h సూచనలు, సలహాలు చెప్పమని – బాలబాలికలను అడగాలి. వారి సలహాలను, సూచనలను గౌరవించాలి. అవకాశం మేరకు వాటిని అమలు పరచాలి.

తరగతుల నిర్వహణతో బాటు, జీవితాలకు సంబంధించిన విషయాలను, వర్తమాన స్థితిగతులను కూడా పిల్లలకు ప్రసంగవశాత్తూ చెబుతూ వుండాలి.

సమాజంలో వున్న మంచితోబాటు, దౌర్జన్యం, జాతి వివక్ష, లింగబేధం – వంటి విషయాలను వివరిస్తూ వుండాలి. వీటిపై పిల్లల స్పందనను నమోదు చేస్తూండాలి. వారి అనుభవాలను తెలుసుకుంటూ వుండాలి. సాంస్కృతిక ప్రదర్శనలను ఒకే మాదిరిగా గాక, కొంత నవ్యత వుండేటట్టు – రూపొందించాలి. ఈ తరహా నిర్ణయాలను ఒకే కార్యకర్తగాక, మిగతా పెద్దలతో కూడా చర్చించి, కొత్త విధానాలను రూపొందించాలి.

మన చుట్టూ జరుగుతున్న సంఘటనలలో – కొన్ని మనకి అనుకూలంగా వుండవచ్చు. కొన్ని ప్రతికూలంగా వుండవచ్చు. అయితే ఈ వైవిధ్యాలకు అతీతంగా ఆలోచించి, ఎక్కువ శాతం మందికి అంగీకారయోగ్యమైన వాటిని, పరిగణనలోకి తీసుకోవాలి.

సమావేశాలలో పాల్గొనే వారిలో ముఖ్యంగా CAA బాలబాలికల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. వారిని కించపరచకుండా, ప్రోత్సహించాలి. వారిపై చిరాకు ప్రదర్శించకూడదు. పాల్గొంటున్న బాలబాలికలంతా, కార్యకర్తలను తమ ఆత్మీయుడుగా భావించాలి.

# సూచన

HIV/AIDS కి సంబంధించి – పెద్ద వారికి చెప్పినా, పిల్లలకు చెప్పినా, అందులో ఆనందపడే విషయాలు ఏవీ వుండవు. వుండేదంతా అనారోగ్యం, శారీరక బాధ, మానసిక ఒత్తిడి, అవమానం, అయిన వారందరికీ దూరం అయామనే బెంగ, అవుతామేమో అనే సంకోచం వంటివే వుంటాయి. సహజంగా ఈ తరహా విషయాలు వినడానికి ఎవరూ ఇష్టపడరు. అయినా కార్యకర్తలు చెప్పక తప్పదు. వివరించక తప్పదు. అందుచేత – కార్యకర్తలు తమ బోధనా పద్ధతులలో ఎప్పటికప్పుడు కొత్త విధానాలను కనుగొంటూ వుండాలి. చెప్పే విధానం ఆసక్తి కరంగా వుండాలి. సంభాషణా చాతుర్యం, చమత్కారం, హాస్యధోరణి, రకరకాల ఉపమానాలు, ఉదాహరణలు – వుండేటట్టుగా కార్యకర్తలు ఎప్పటికప్పుడు చూసుకుంటూ వుండాలి. దానికి తోడు చక్కని వాక్శుద్ధి, శ్రావ్యమైన కంఠం, చక్కని భాష, పలు ప్రాంతాలకు సంబంధించిన "యాస" – ఇత్యాదివి వుంటే, కార్యకర్త – ఈ తరహా సమావేశాలను చక్కగానూ, విజయవంతంగానూ నిర్వహించగలడు.

ఎయిడ్స్ బారిన పడిన బాలబాలికలలో, నిరాశా నిస్పృహలు ప్రబలిపోకుండా, వారికి సాధ్యమైనంత వరకూ సరదాగానూ, నవ్వుతూనూ వుండేటట్టు చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ.

# VASAVYA AT A *Glance*

Vasavya Mahila Mandali (VMM) a non-governmental organisation was established in 1969 by Gora and Saraswathi Gora, Freedom fighters and Social reformers. Ever since the inception, VMM under the inspriring chairmanship of Mrs. Chennupati Vidya, Former Member of Parliament, has been working with its focus on women and child development.

## The Programmes

- H Lead partner and implementation of Home/Community based HIV/AIDS care and support.
- H Partnership's for Sexual Health with street children.
- H Krishna Community Health Interventions Programme in Vijayawada.
- H Swetcha Gora Eye Bank.
- H Vasavya Rehabilitation Center for Torture victims.
- H Gora Abhay Nivas, Women shelter and Development Programme.
- H Priyadarshini working women's hostel.
- H Anganwadi teachers training centre.
- H Multi purpose health workers training institute.
- H Skill Development Programme.
- H Picturing Hope.
- H Vasavya Education and knowledge building for children affected by HIV / AIDS
- H A Home for women under "SWADHAR"

## VMM Publications

- H Moving Forward
- H Picturing Hope
- H Periodical News Letters
- H HIV AIDS Counseling
- H Stay Fit and Feel Good
- H HIV/AIDS and Confidentiality
- H Good Food for Good Health

For more information please visit our Web Site : www.vasavya.com

Published by

**VASAVYA MAHILA MANDALI**

Benz Circle, Vijayawada - 520 010, Andhra Pradesh, INDIA
Tel : 91-866-2489784, 2470966, Tele Fax : 91-866-2473056
e-mail : vasavyamm@sify.com, vasavya@vasavya.com
Url : www.vasavya.com